సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్
రీజనల్ మేనేజర్,
సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను..
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా ఆధ్వర్యంలో లక్ష్యం
తెలుగు దిన/మాస పత్రిక, టివిలతోపాటు
లక్ష్యం (టివి) ఎలక్ట్రానిక్ మీడియా నందు పనిచేయుటకు రాష్ట్రవ్యాప్తంగా ప్రింట్ మీడియా నందు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, మండలవారీగా విలేఖరులు కావలెను. బ్రాంచ్ మేనేజర్ల, ఆర్.సి. ఇన్‌ఛార్జ్‌లు కావలెను. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి కెమెరామెన్స్, యాంకర్స్, వీడియో ఎడిటర్స్, పేపర్ మరియు అడ్వర్‌టైజ్‌మెంట్ డిజైనర్స్ అర్జంటుగా కావలెను.
చిన్న పత్రికల ముద్రణకు మావంతు చేయూతనిచ్చే సంకల్పంతో రాయితీతో ముద్రించగలము
మీడియా రంగం నందు అనుభవజ్ఞులైన సిబ్బందికి మాత్రమే ప్రాధాన్యత
ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
పి. శివరామ ప్రసాద్ యాదవ్
జనరల్ మేనేజర్
94946 53330
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్
63042 20819


ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:14 సంచిక:5 గురువారం 5-3-2026 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్(ఎఫ్‌బీఎంఎస్)పై

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలోని తన చాంబర్‌లో సమీక్ష





**అమరావతిలక్ష్యం న్యూస్**

ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్(ఎఫ్‌బీఎంఎస్)పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలోని తన చాంబర్‌లో సమీక్ష జరిపారు. ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నెంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్-రూరల్ ప్రాపర్టీ వంటి మొత్తం 26 ఆట్రిబ్యూట్స్‌తో ఫ్యామిలీ డేటాబేస్ రూపొందించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎస్‌జీఎస్‌డబ్ల్యు, డిస్కమ్స్, ఎంఏయూడీ, వెబ్‌ల్యాండ్, వాహన్, హెచ్‌ఆర్‌ఎంఎస్, సీబీడిటీల, పంచాయతీరాజ్, మార్క్‌ఫెడ్ వంటి శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇందులో పొందుపరచాలని సూచించారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉందని, వచ్చే ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటాబేస్ సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. అయితే ప్రభుత్వంలోని అన్ని శాఖల దగ్గర ఉన్న డేటాబేస్ సమీకృతం చేయాలని, అప్పుడు కచ్చితత్వం పెరుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, దానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు.



### క్రాప్ డైవర్షన్‌కు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ...

# రైతుల ఆదాయవృద్ధే లక్ష్యం

**- హార్టికల్చర్ హబ్ దిశగా 15 లక్షల హెక్టార్లలో క్రాప్ డైవర్షన్ ప్రణాళిక**
**- భూగర్భ జలాల పరిరక్షణ...ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం**
**- విపత్తుల బారిన పడకుండా ఖరీఫ్ రెండు నెలల ముందుకు... రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**
**- క్రాప్ డైవర్షన్, మద్దతు ధరలు, సేంద్రీయ వ్యవసాయం, కౌలు రైతుల రుణాలపై అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమగ్ర వివరణ**



**అమరావతి, మార్చి 04: లక్ష్యం న్యూస్**

రాష్ట్రంలో వరి పంట సాగు విస్తీర్ణాన్ని సమతుల్యం చేస్తూ రైతులను లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు దారితీసే స్పష్టమైన విధానాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అసెంబ్లీలో తెలిపారు. క్రాప్ డైవర్షన్, మద్దతు ధరలు, సేంద్రీయ వ్యవసాయం, కౌలు రైతుల రుణాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిస్తూ, 202526 క్రాప్ ఇయర్‌కు రాష్ట్రంలో వరి సాగు చేస్తున్న రైతులు మొత్తం 38.97 లక్షల మంది ఉన్నారని, అందులో ఖరీఫ్ 26.94 లక్షలు, రబీ 12.03 లక్షల మంది ఉన్నారని వెల్లడించారు. అధిక వరి సాగు ప్రాంతాల్లో భూగర్భ జలాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనె గింజల వంటి పంటలను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు, నాణ్యమైన విత్తనాల సరఫరా, సాంకేతిక మార్గదర్శకాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. 202526 సంవత్సరానికి సర్టిఫైడ్ సీడ్ ఉత్పత్తి ప్రణాళిక అమలు చేస్తున్నామని, ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా ఆధునిక విత్తనాలను రైతులకు అందిస్తున్నామని తెలిపారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, మార్కెట్ అవసరాలు, నీటి లభ్యత నేపథ్యంలో పంటల వైవిధ్యీకరణ అత్యవసరమని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తయ్యాయని, సాగునీటి లభ్యత పెరిగినప్పటికీ వరిపై అధిక ఆధారపడటం రైతులకు గిట్టుబాటు కాదని తెలిపారు. వరిని పూర్తిగా మానేయాలని ప్రభుత్వం చెప్పడం లేదని, అయితే పాత వంగడాల బదులు నాణ్యమైన, ఎగుమతులకు అనుకూలమైన కొత్త వంగడాలను ప్రోత్సహిస్తున్నామని స్పష్టం చేశారు. మొదటి దశలో రాయలసీమ జిల్లాల నుండి ప్రకాశం జిల్లా వరకు 15 లక్షల హెక్టార్లలో క్రాప్ డైవర్షన్ చేపట్టి హార్టికల్చర్ హబ్‌లుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 30,000 కోట్లు, ప్రైవేట్ రంగం ద్వారా 70,000 కోట్లు సమీకరించి హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని వెల్లడించారు. సంవత్సర కాలంలో రైతులకు వరి పంటలో ఎకరాకు సుమారు ₹6,000 ఆదాయం మాత్రమే వస్తుండగా, కంది పంటకు 26,000, మినుముల పంటకు 21,000, జొన్న పంటకు 16,000, పామాయిల్ పంటకు 1.50 లక్ష రూపాయల లాభం వస్తుందని వివరించారు. డైవర్షన్‌కు ముందుకొచ్చే రైతులకు పామాయిలు ఉచిత మొక్కలు, సాంకేతిక సలహాలు, డ్రిప్, స్ప్రింక్లర్ సదుపాయాలు కల్పించి, పండించిన పంటలను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. మొక్కజొన్నకు ₹2400 మద్దతు ధర ప్రకటించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో 90 శాతం నీటి నిల్వలు ఉన్నందున ఖరీఫ్ సాగును రెండు నెలలు ముందుకు తీసుకురావాలని, మే నెలలో ఖరీఫ్ ప్రారంభం అయ్యేలా ప్రతి గ్రామంలో ప్రత్యేక క్యాంపెయిన్లు నిర్వహిస్తున్నామని, ఎమ్మెల్యేలు రైతులకు అవగాహన కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు. కౌలు రైతుల విషయానికి వస్తే, 9.13 లక్షల మందికి సీసీఆర్‌సీ కార్డులు జారీ చేసి ₹4474 కోట్లు రుణాలుగా మంజూరు చేశామని వెల్లడించారు. రైతుల ఆదాయ వృద్ధి, స్థిరమైన వ్యవసాయ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అసెంబ్లీలో స్పష్టం చేశారు.

# 2014-19లో వడ్డెర్లకు, రజకులకు, మత్స్యకారులతో ఇతక బీసీ కులాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాం



**అమరావతిలక్ష్యం న్యూస్**

ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తర సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్ర చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత స్పందన...

- బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యం
- గతంలో ఆదరణ, ఆదరణ 2.0 పథకాలను ప్రారంభించిన ఘనత సీఎం చంద్రబాబుదే
-త్వరలో ప్రారంభించబోయే ఆదరణ 3.0లో వడ్డెర్లకు ప్రాధాన్యమిస్తున్నాం
-వడ్డెర్లకు మైనింగ్ లీజు కేటాయింపుల్లో 15 శాతం రిజర్వేషన్లు, సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇచ్చే ఆలోచన చేస్తున్న కూటమి ప్రభుత్వం
-ఈ రెండు ఫైళ్లు ప్రస్తుతం ఆర్థిక శాఖ వద్ద పరిశీలనలో ఉన్నాయి...
-సముద్రంలో చేపల వేట నిషేధం కాలంలో మత్స్యకారులకు(పల్లెకారులు) ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచాం
-1.20 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్నాం
-మత్స్య కారులు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షల వరకూ బీమా సదుపాయం అందజేస్తున్నాం
-మత్స్యకారుల మర పడవులకు వినియోగించే లీటర్ డీజిల్ పై రూ.9లు సబ్సిడీ ఇస్తున్నాం
-మత్స్య కారుల పిల్లల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నాం
-మత్స్య కారుల పడవలు మరమ్మతులకు రూ.30 కోట్లు వెచ్చిస్తున్నాం
-దేశంలో మొట్టమొదటిసారిగా 2014-19 మధ్య రజకల ఆర్థిక వృద్ధి కోసం ధోబి ఘాట్లు నిర్మించిన ఘనత సీఎం చంద్రబాబుదే...

# హామీలు అమలు చేయాలని అడిగితే తప్పా..?

**తాడేపల్లి:లక్ష్యం న్యూస్**



ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరిన అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లపై చంద్రబాబు సర్కారు ప్రదర్శించిన దమనకాండ అత్యంత హేయమని మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు 'ఛలో విజయవాడ'కు తరలివచ్చిన అంగన్‌వాడీ ముహిళలను నిద్రిస్తున్న సమయంలో అత్యంత దారుణంగా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని వైయస్ జగన్ తప్పుబట్టారు. ఈ మేరకు చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో వైయస్ జగన్ పోస్టు చేశారు. అందులో ఆయన ఏమన్నారంటే.. చంద్రబాబు ఎన్నికల సమయంలో మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ అంగన్‌వాడీ వర్కుర్లు, హెల్పర్లు గట్టిగా అడగడం తప్పు అవుతుందా? రెండేళ్లు అవుతున్నా.. ఆ హామీలకు దిక్కూ మొక్కూ లేదని నిలదీయడం, ప్రశ్నించడం నేరం అవుతుందా? అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లపై మీ దమనకాండ అత్యంత హేయం. మహిళలని కూడా చూడకుండా వారిపై లాఠీఛార్జీ.. పోలీసుల చేత బలప్రయోగం.. ఎక్కడికక్కడ నిర్బంధం.. వారికి కనీస సౌకర్యాలు కూడా లేకుండా చేసి అత్యంత అమానవీయంగా వ్యవహరించారు. ఇలా చేయడానికి మీకు సిగ్గనిపించడం లేదా? వాళ్లు ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా ఆందోళన చేస్తుంటే... ఈరోజు ఉదయం చర్చలకు పిలుస్తామని చెప్పి, ముందు రోజు రాత్రే నిరసన శిబిరాలకు కరెంటు తీసివేసి, కంచెలు వేసి, కనీసం ఆహారం, తాగునీళు అందకుండా చేయడం దారుణం కాదా? ఏరుదాటాక తెప్పతగలేసే మీ ధోరణి, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్‌లు ఎగరగొట్టి పచ్చి మోసాలు ఎలా చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారు. ఒక్క అంగన్‌వాడీలకే కాదు.. రైతులకు, విద్యార్థులకు, మహిళలకు, ఉద్యోగులు సహా వివిధ వర్గాల వారికి మీరు చేస్తున్న అన్యాయాలు, వెన్నుపోట్లు శిశుపాలుడి పాపాల్లా పెరుగుతూనే ఉన్నాయి. దీనికి తప్పకుండా మీరు మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది. చంద్రబాబుగారూ.. మీరు తక్షణం అంగన్‌వాడీలు, వర్కర్లకు క్షమాపణలు చెప్పాలని, వారికిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నా!!

# 30 రోజుల్లో భవన నిర్మాణ అనుమతులు..నిబంధనలు ఉల్లంఘిస్తే సీజ్ :- హోంమంత్రి అనిత



**అమరావతి, మార్చి 04,లక్ష్యం న్యూస్**

ఏపీ శాసనసభలో విపత్తు నిర్వహణ చట్టం సవరణ బిల్లును హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ,అగ్నిప్రమాద నివారణ చర్యలకు సంబంధించిన చట్టంలో మార్పులు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆధునిక భవన నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు రావటంతో మార్పులు అవసరమైనట్లు చెప్పారు. ఈ సవరణ ద్వారా భవన నిర్మాణ అనుమతులను జాతీయ నిబంధనల మేరకు సవరించాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. అగ్నిమాపక పరికరాలు లేని భవనాలపై జరిమానాలను భారీగా పెంచుతున్నట్లు మంత్రి తెలిపారు. నిర్దేశిత కాలపరిమితి ప్రకారం అనుమతులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, అగ్నిమాపక పరికరాల ఆధునీకరణకు ప్రాధాన్యం ఇచ్చేలా చట్టంలో సవరణ చేసినట్లు తెలిపారు. వాణిజ్య, పారిశ్రామిక, నివాస భవనాలకు ఫైర్ ఎన్‌వోసీ తప్పనిసరి చేస్తున్నామన్నారు. బహుళ అంతస్తుల భవనాల్లో అత్యవసర మార్గాలు, అగ్నిమాపక పరికరాలతో పాటు తగిన సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి అనిత పేర్కొన్నారు. సిబ్బందికి నిరంతర శిక్షణ ఇవ్వడం, ఆధునిక రక్షణ విధానాలపై అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతులు 21 నుంచి 30 రోజుల్లో మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భవన ప్రాంగణాన్ని సీజ్ చేసే చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత హెచ్చరించారు. ఈ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

# శాసనమండలిలో జరిగిన ఘటన ప్రజాస్వామ్యంపై దాడి

**తాడేపల్లి:లక్ష్యం న్యూస్**

రాష్ట్ర శాసనమండలిలో ఇవాళ చోటుచేసుకున్న ఘటనలు ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోయాయని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, మేరుగ నాగార్జున, టీజేఆర్ సుధాకర్ బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన పవిత్ర వేదిక అయిన చట్టసభలోనే అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. శాసనమండలి ఛైర్మన్ మోషెన్ రాజు గారి పట్ల మంత్రులు, టీడీపీ సభ్యులు అమానవీయంగా, అవమానకరంగా ప్రవర్తించారని తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిని గౌరవించాల్సింది పోయి కులం, మతం పేరుతో టార్గెట్ చేయడం చట్టసభల సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకే ఈ దాడులు జరిగాయని స్పష్టమైందని వైయస్ఆర్‌సీపీ నేతలు ఆరోపించారు. మంత్రి అచ్చెన్నాయుడు చేసిన వ్యాఖ్యలు యాదృచ్ఛికం కాదని, దీనివెనుక స్పష్టమైన దురుద్దేశం ఉందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ సభలో ఉండగానే ఈ ఘటన జరగడం మరింత ఆందోళనకరమని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ఒక దళిత వ్యక్తిని మతం, కులం పేరుతో అవమానించడం కేవలం వ్యక్తిగత దాడి మాత్రమే కాకుండా సామాజిక న్యాయం, సమానత్వంపై దాడి అని వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీలు స్పష్టం చేశారు. ఛైర్మన్‌ను "ఏ మతానికి చెందినవారు?" అని ప్రశ్నించడం చట్టసభల గౌరవాన్ని మంటగలిపిందని పేర్కొన్నారు.తిరుమల లడ్డూ వ్యవహారాన్ని రాజకీయ దుమారంగా మార్చి, ఆ నీడలో హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా జరుగుతున్న అనుమానాస్పద లావాదేవీలపై వస్తున్న ఆరోపణలను దారి మళ్లించేందుకు అధికార పక్షం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తిరుమల నెయ్యి కొనుగోళ్లలో అవకతవకలపై ఆధారాలతో ప్రశ్నలు లేవనెత్తగానే అధికార పక్షం అసహనానికి లోనైందని పేర్కొన్నారు. మార్కెట్ రేటు కంటే అధిక ధరలకు నెయ్యిని సరఫరా చేస్తూ హెరిటేజ్ యూనిట్ ద్వారా లాభాలు పొందుతున్నారనే అంశాలపై సమాధానం చెప్పలేకపోయినందుకే సభను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం జరిగిందని విమర్శించారు. మండలిని తమ చేతుల్లోకి తీసుకోవాలన్న దురుద్దేశంతోనే ఛైర్మన్‌పై వ్యక్తిత్వ



హననానికి పాల్పడ్డారని అన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థకు హానికరంగా వ్యవహరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిపై తక్షణ చర్యలు తీసుకుని, ఆయనను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వైయస్ఆర్‌సీపీ నేతలు డిమాండ్ చేశారు. చట్టసభల గౌరవాన్ని కాపాడటం ప్రతి సభ్యుడి బాధ్యత అని స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## 400 కోట్ల బంగారం ఎక్కడ

పోలీసుల ఎదుట కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టు పార్టీ కుదేలైపోయింది. ఇప్పటికే వందలాది మంది మావోలు మృత్యువాత పడగా, పలువురు అగ్రనేతలు పోలీసులు ఎదుట లొంగిపోయారు. దేవ్‌జీ, మల్ల రాజిరెడ్డి, మల్లోజుల వేణుగోపాల్, ఆశన్న, నరసింహారెడ్డి వంటి అగ్రనేతలంతా లొంగిపోవడంతో ఇక ఆ పార్టీ దేశంలో కనుమరుగవ్వడం ఖాయమనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలో వారు పార్టీ కోసం సేకరించిన డబ్బు, నగలు ఎక్కడున్నాయనే విషయంలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది.కేవలం డబ్బు, బంగారమే కాకుండా మావోయిస్టులకు సంబంధించిన పలు విలువైన డ్యాక్యుమెంట్లు, ఆధునిక ఆయుధాలు అడవుల్లో రహస్య ప్రదేశాల్లో దాచి ఉంచినట్లు ప్రచారం సాగుతోంది. వాటి వివరాలను సేకరించడం కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలు మావోయిస్టు పార్టీ అగ్రనేతలను తీవ్రంగా ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టుల్లో అగ్రనేతలుగా ఉన్నవారంతా ప్రస్తుతం పోలీసుల సమక్షంలో ఉన్నారు. దీంతో పార్టీ నిధులు, నిల్వల గురించి వారికి తెలిసి ఉంటుందన్న కోణంలో విచారిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికోసం కేంద్ర నిఘా సంస్థలు ఇప్పటికే హైదరాబాద్ చేరుకున్నాయి. కేంద్ర నిఘా వర్గాలకు చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ), రిసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా), ఆర్మీ ఇంటెలిజెన్స్‌తో పాటు కేంద్ర సాయుధ బలగాలకు చెందిన సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్ తదితర బృందాలు ఇప్పటికే వారిని పలు విషయాలపై ప్రశ్నిస్తున్నాయి. గడచిన ఆరు నెలల కాలంలో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలు ఒక్కరొక్కరుగా లొంగిపోతున్న విషయం తెలిసిందే. వారు లొంగిపోతున్న సమయంలో కొంతమది నేతలు తమ వద్ద ఉన్న ఆయుధాలు, నగదు, డబ్బు పార్టీ అధీష్టానానికి అప్పగించి వచ్చినట్లు చెబుతున్నారు. మరికొంతమంది ఆయుధాలతో లొంగిపోయినప్పటికీ పార్టీకి చెందిన నిధులు, బంగారం మాత్రం అడవుల్లో ఉన్న క్యాడర్ కు అప్పగించి వచ్చినట్లు చెబుతున్నారు. ఇటీవల లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యులు, పొలిట్‌బ్యూరో మెంబర్ మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. తాము ఆయుధాలతో విప్లవం రాదు అని నమ్మాం కనుక తమ వద్ద ఉన్న ఆయుధాలతో లొంగిపోయామని, అయితే ఇంకా పార్టీలో ఉన్న క్యాడర్ అడవుల్లో ఉండి పోరాడేందుకు సిద్ధంగా ఉండటంతో తన వద్ద ఉన్న ఆరుకోట్ల రూపాయల నగదు, ఆరు కిల్లో బంగారం పార్టీ నేతలకు అప్పగించి వచ్చినట్లు స్పష్టం చేశారు. దాన్ని భూతల్లి కడుపులోనే దాస్తామని కూడా ఆయన వెల్లడించారు. మావోయిస్టు పార్టీ వద్ద పెద్ద ఎత్తున ఆయుధాలతోపాటు వందల కోట్ల రూపాయలు, అంతకు మించి విలువైన బంగారం ఉందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఇటీవలి కాలంలో మావోయిస్టు అగ్రనేతల్లో ఒకరు, పీఎల్‌జీఏ కమాండర్ అయిన బార్సేదేవాను పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో తెలంగాణ చరిత్రలోనే మొదటి సారిగా మావోయిస్టు డంప్ నుంచి రూ.20 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకోవడం గమనార్హం. అలాగే 48 అత్యంత అధునాతన ఆయుధాలు పోలీసులకు మావోయిస్టులు అప్పగించారు. మావోయిస్టులు కొవిడ్ సమయంలో తమ వద్ద ఉన్న కోట్లాది రూపాయల నగదును బంగారం రూపంలోకి మార్చినట్లు తెలుస్తోంది. ఝార్ఖండ్, ఛత్తీ?సగఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఒడిసా, ఏపీ తదితర రాష్ట్రాల్లోని కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తల నుంచి మావోయిస్టులు పార్టీ ఫండ్ సేకరించినట్లు తెలుస్తోంది. ఈ మొత్తాన్ని కేంద్ర కమిటీకి పంపిస్తుంటారు. పార్టీకి నిధుల సేకరించడానకి విస్తృత నెట్‌వర్క్ ఉందని జాతీయ విచారణ సంస్థ (ఎన్ఐఏ) ధృవీకరించింది. ఈ క్రమంలోనే సుమారు రూ.400 కోట్ల విలువైన నగదును బంగారం రూపంలోకి మార్చినట్లు తెలుస్తోంది. అయితే అది ఎవరివద్ద ఉందనేది ప్రస్తుతం సస్పెన్స్..ఇక బీజాపూర్ పోలీసులు మూల్‌వాసీ బచావో మంచ్ (ఎంబీఎం) సభ్యులు ఇద్దరు మావోయిస్టుకు పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలో రూ.6 లక్షలు డిపాజిట్ చేస్తుండగా అరెస్టు చేశారు. మజ్దూర్ సంఘటన సమితి (ఎంఎస్ఎస్) సభ్యులు కొందరు నిధులు సేకరించి, బ్యాంకుల్లో డిపాజిట్లు చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. గతంలో మావోయిస్టు స్పెషల్ ఏరియా కమిటీ సభ్యుడైన ప్రద్యుమ్నశర్మ బంధువు ఒకరు చెన్నైలోని వైద్య కళాశాలలో చేరగా, ఆమె ఫీజుకు కావాల్సిన కోటి 13 లక్షలను బ్యాంకు ఖాతాల ద్వారా ఇచ్చినట్లు ఎన్ఐఏ గుర్తించడం సంచలనంగా మారింది. పార్టీ సానుభూతి పరుల వద్దే ఇంత సొమ్ము ఉంటే ఇంకా పార్టీ డంపులలో ఎంత మేరకు ఉంటుందన్న చర్చ సాగుతోంది. మావోయిస్టు పార్టీ నోట్ల మార్పిడి సమయంలో తీవ్రంగా నష్టపోయినట్లు పార్టీ అగ్రనేతలు చెబుతున్నారు. సుమారు రూ.200 కోట్ల వరకు పాత నోట్లను మార్పిడి చేసేందుకు పార్టీ అగ్రనాయకత్వం ప్రయత్నించినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో కొంతమొత్తాన్ని మార్చినప్పటికీ మిగతది సాధ్యం కాలేదని చెబుతున్నారు. నోట్ల మార్పిడి కోసం పార్టీ సానుభూతిపరులు, ఇతర వర్గాల వారికి పార్టీ నగదును అప్పగించగా వారు డబ్బును మార్చినప్పటికీ తిరిగి పార్టీకి ఇవ్వలేదన్న ప్రచారం ఉంది. దీన్ని అగ్రనేత ఒకరు ధృవీకరించారు కూడా. అలా పెద్దమొత్తంలో పార్టీ ఆర్థికంగా నష్టపోయినట్లు నేతలు చెబుతున్నారు.మావోయిస్టు పార్టీ వద్ద సుమారు400 కిలోల బంగారం ఉండి ఉంటుందని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. అయితే దాన్ని ఎక్కడ దాచారనేది ప్రస్తుతం చర్చనీయంశంగా మారింది. బంగారాన్ని అంతా అడవుల్లోని డంపు ల్లో దాచి ఉండటారని కేంద్ర, రాష్ట్ర నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాదాపు రూ.500 కోట్ల బంగారం మావోయిస్టు పార్టీ వద్ద ఉందనే అనుమానంతో ఆయా సంస్థలు మావోయిస్టులను ప్రశ్నిస్తున్నాయి. అయితే పార్టీ అగ్రనేతలు పార్టీ నిలువుల గురించి నోరు తెరుస్తారా? లేదా అనేది ప్రస్తుతం మిలియన్ డాలర్ల ప్రశ్న.

## రహదారుల ఆధునీకరణకు రూ 3 కోట్లు

### -ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**
నియోజకవర్గ పరిధిలో రహదారుల ఆధునీకరణకు రూ 3కోట్లు నిధులు మంజూరైనట్లు ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. రెంటచింతల మండలం పాలువాయి, తుమృకోట, పశర్లపాడు రహదారులకి రూ 2.90కోట్లు , మాచర్ల మండలం అనుపు రహదారికి రూ 10లక్షలతో ఆధునీకరణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఆత్మవిశ్వాసం సడలిన రోజే అపజయం మనల్ని ఆవహిస్తోంది

### - అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వి.వి.నాయుడు






**మచిలీపట్నం మార్చి 4 లక్ష్యం న్యూస్**
అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి పాఠశాల విద్యాసంస్థలలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు కృష్ణాజిల్లా పోలీసులు. అందులో భాగంగా ఈరోజు స్థానిక మచిలీపట్నంలోని నిర్మల హైస్కూల్ నందు నిర్వహించిన సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వి.వి. నాయుడు గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రమేష్ గారు, నిర్మల హైస్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
విద్యార్థులకు వారి యొక్క ఆత్మ రక్షణ, భద్రత, ప్రమాదం సంభవించే సమయంలో తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలి, పట్టుదల ఏకాగ్రత తో ఎలా ముందుకు సాగాలి, వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మరి ముఖ్యంగా సెల్ఫ్ డిఫెన్స్ నిపుణుల ఆధ్వర్యంలో తరగతులు నిర్వహించి చిన్నచిన్న టెక్నిక్స్ తో తమను తాము ఏ విధంగా రక్షించుకోవచ్చు తెలియజేశారు.
ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ
■ఆత్మరక్షణ అనేది కేవలం మన శరీరానికి సంబంధించిన అంశమే కాదని మానసికంగా మనలో దృఢత్వాన్ని పెంచడానికి ఇది ఎంతగానో సహాయపడుతుందన్నారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించడం, అనుమానాస్పద పరిస్థితులు ఎదురైతే తక్షణమే పోలీసు, కుటుంబ సభ్యులు, బంధువుల కు సమాచారం అందించడం వంటివి చేయాలని అన్నారు.
■బాలికలు ఎంత దృఢంగా ఉంటే తమను తాము అంత ధైర్యంగా రక్షించుకోగలరని, ఆపద సంభవించే సమయంలో ఎవరో రక్షిస్తారని వేచి ఉండే కన్నా ముందుగానే తమను తామే రక్షించుకునే నైపుణ్యాన్ని కలిగి ఉండాలని తెలిపారు.
■చదువు మాత్రమే కాకుండా శారీరకృఢత్వాన్ని పెంపొందించుకొని సెల్ఫ్ డిఫెన్స్ పై పూర్తి పట్టు సాధిస్తే ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురైనా సునాయాసంగా తప్పించుకోగలరని తెలిపారు.
■మరి ముఖ్యంగా నేటి సమాజంలో అమ్మాయిలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో సామాజిక మాధ్యమాల ద్వారా జరిగే నేరాలే అధికం. ముఖ పరిచయం లేని వ్యక్తుల వలన ప్రమాదాలు ఏ రూపంలోనైనా రావచ్చని కనుక ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని చెడు ఆకర్షణలకు లోనవ్వకుండా, ప్రతి ఒక్క విద్యార్థిని వారి యొక్క బలాలు, బలహీనతలు తెలుసుకొని బలహీనతలను అధిగమించి, వివిధ రంగాలలో ఉన్న అవకాశాలను తెలుసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని తెలిపారు.
■అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న విద్యాసంస్థలు, పాఠశాలలు, కళాశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ లలో నిష్ణాతులైన వారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించి, ఆకస్మాత్తుగా ఎవరైనా దాడి చేసిన తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలి తెలియజేశారు. ఈ ఒక్క రోజే కాకుండా నిరంతరం సెల్ఫ్ డిఫెన్స్ ను అలవాటుగా మార్చుకొని సంపూర్ణ మహిళగా మారాలని పోలీసు అధికారులు తెలిపారు.

## వచ్చే మే నెల ఒకటో తేదీ నుండి చేపట్టనున్న ఇండ్ల గణన కార్యక్రమాన్ని ఎలాంటి తప్పులు దొరలకుండా సజావుగా పూర్తి చెయ్యాలి

### - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గణన చార్జ్ అధికారుల కు ఆదేశాలు

**మచిలీపట్నం మార్చి 4 లక్ష్యం న్యూస్**
బుధవారం జిల్లా కలెక్టర్ కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మొదటి దశ ఇండ్ల జాబితా, ఇండ్ల గణన జిల్లా చార్జ్ స్థాయి అధికారుల శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల మాదిరిగా ఈ ఇండ్ల గణన కార్యక్రమాన్ని కూడా చాలా తీవ్రంగా పరిగణించి శ్రద్ధతో చేయాలన్నారు.
ఈ గణన కార్యక్రమంలో సరైన వివరాలు నమోదు చేయడం అందరి బాధ్యత అన్నారు.
కొందరు ఇంటి యజమానులు కింది అంతస్తు నిర్మించుకున్న తర్వాత మొదటి అంతస్తు కొత్తగా నిర్మించుకుంటారని వాటికి నంబరు తీసుకోకుండా ఉంటారని చెప్పారు.
అలాగే కొన్నిసార్లు అసైన్మెంట్, ప్రభుత్వ భూములకు ఇంటి స్థలాలుగా ఇచ్చి ఉన్న వాటికి నంబరు ఇవ్వవచ్చా లేదా అనే చాలామంది మీమాంసలో కూడా పడతారన్నారు.
వాస్తవంగా మున్సిపల్ చట్టం ప్రకారం సూపర్ స్ట్రక్చర్ పన్ను




దేనికైనా వేయవచ్చన్నారు.
ప్రతి ఇంటి పన్ను చెల్లింపుదారునికి నంబర్ తప్పనిసరిగా ఎన్యుమరేటరు ఇవ్వడం చాలా ముఖ్యమన్నారు.
ప్రతి ఒక్కరూ ఇండ్ల జాబితా గణన ఎలా చేయాలో పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. అప్పుడే వారు ఎన్యూమరేటర్లకు సరైన శిక్షణ ఇవ్వగలుగుతారన్నారు.
ఎన్యూమరేటర్లను నియామకంపై త్వరలో స్పష్టత వస్తుందని ఆ తదుపరి వారిని నియమించుకుని వారికి కూడా శిక్షణా తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.
ప్రతి ఎన్యూమరేటరు వారికి ఇచ్చిన ఇండ్ల జాబితా బ్లాక్ లో ఏ ఏ ఇండ్లు ఉన్నాయో సరి చూసుకోవాలన్నారు
వారికి ఒక ఎక్సెల్ షీట్ అందజేసి వారి పరిధిలో ఉన్న 700 నుంచి 800 ఇండ్లకు సంబంధించి నంబర్లు జాబితా ఇస్తే త్వరగా పని పూర్తవుతుందన్నారు.
అందరితో కలిపి ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేస్తామని ఎవరికైనా ఏమైనా అనుమానాలు ఉంటే అందులో తెలియజేస్తే వివరణలతో నివృత్తి చేస్తామన్నారు.
ఈ శిక్షణ తరగతుల్లో సంయుక్త కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ చంద్రశేఖర రావు, మచిలీపట్నం గుడివాడ ఆర్డీవోలు సాంబశివరావు, బాలసుబ్రమణ్యం, కే ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, జడ్పి సిఈఓ కన్నమనాయుడు, డిపిఓ అరుణ, పలువురు తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో

## ప్రాణాన్ని జెండాలా ఎగరేసిన త్యాగి చంద్రయ్య

**వైసీపీ రక్కసిమూకలు రక్తదాహం తీరింది**

**ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి**

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి :**
తెలుగుదేశం పార్టీ కోసం, చంద్రబాబు నాయుడు కోసం ప్రాణాలను సైతం త్యజించిన త్యాగి దివంగత తోట చంద్రయ్య అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. ఏపీ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టిన పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లుపై సాగిన చర్చలో ఆయన మాట్లాడారు. 2021 లో మాచర్లలో టీడీపీ ఇంచార్జ్ గా తనను ప్రకటించగానే జరిగిన భారీ ర్యాలీ చూసిన వైసీపీ రక్కసి మూకలు ప్రతి మండలంలో పార్టీ నాయకులను చంపేందుకు పథకం రచించాయన్నారు. పిన్నెల్లి సోదర్ల అనుచరులు ఒక పథకం ప్రకారం హత్య చేశారని, తోట చంద్రయ్య పీకపై కత్తిపెట్టినా ఎక్కడ



భయపడకుండా జై చంద్రబాబు అని ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. చంద్రయ్య మరణం బడుగు బలహీన వర్గాలను ఆలోచింపజేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా వారి కుటుంబాన్ని ఎంతగానో ఆదుకున్నట్లు వివరించారు. కఠిన శిక్షలతోనే ఫ్యాక్షన్ సమూల నిర్మూలనకు దోహదపడుతోందని ఎమ్మెల్యే జూలకంటి అభిప్రాయపడ్డారు. పల్నాడులో అనాదిగా నెలకొన్న ఫ్యాక్షన్ రూపుమాపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక మార్గాలను అన్వేషిస్తున్నరన్నారు. తోట చంద్రయ్య కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా ఆయన కుమారుడికి ఉద్యోగం ఇచ్చి, ఫ్యాక్షన్ ఊభిలో పడకుండా కాపాడారని ప్రసంశించారు. పబ్లిక్ సర్వీసు నియామకాల సవరణ బిల్లుకు అసెంబ్లీ, కేబినెట్ ఆమోదం తెలపడం శుభపరిణామమన్నారు. ఈ బిల్లుతో ఫ్యాక్షన్ కోరల్లో చిక్కుకునేందుకు ఏ ఒక్కరూ మొగ్గు చూపరని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిల్లు ఆమోదానికి కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఉత్తమ విద్య.. మౌలిక సదుపాయాలు అందిస్తాం - కలెక్టర్




**బాపట్ల బ్యూరో మార్చి 4 లక్ష్యం న్యూస్:**
విద్యార్థినీలకు నాణ్యమైన విద్య బోధన అందించండి, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో తరగతి గదులను ఆయన పరిశీలించారు. కళాశాలకు సంబంధించిన గదులను బాలికల ఉన్నత పాఠశాల తరగతుల కొరకు వినియోగించడంపై ఆరా తీశారు. గదులు చాలక పోవడంతో గతంలోనే కళాశాల తరగతి గదులలో పాఠశాల విద్యార్థినిలను ఉంచడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోవడంపై ఆరా తీశారు. విద్యాశాఖ రాష్ట్ర ఉన్న అధికారులతో అక్కడే ఫోన్ లో మాట్లాడారు. కళాశాల నిర్వహణపై ఆరా తీశారు. జూనియర్, డిగ్రీ కళాశాలల నిర్వహణ, తరగతి గదుల చాలక విద్యార్థినిలు ఇబ్బందులు పడటంపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమస్యలన్ని పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థిణిలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, గదులను ఆధునికరిస్తామన్నారు. విద్యాబోధన నాణ్యతతో ఉండాలని, ప్రాక్టికల్స్ క్రమ పద్ధతిలో




జరగాలని ఆయన పలు సూచనలు చేశారు.ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, డీఈవో శ్రీనివాస్ సింగ్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తహసిల్దార్ షాలీమా, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బి నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతల ఆత్మగౌరవం ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం

# : దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు

**అవనిగడ్డ: మార్చి 4 లక్ష్యం న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక చారిత్రాత్మకమైన మార్పుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు . గత ఐదేళ్ల పాలనలో రైతన్నలను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో, బుధవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల భూములపై గత ప్రభుత్వం ఏ రకమైన పెత్తనం చలాయించారో మనమందరం చూశామని కానీ, ఈ రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, రైతన్నకు అసలైన 'భూ హక్కు' కల్పిస్తోందని అన్నారు పాస్‌బుక్ అనేది రైతు కష్టార్జితంతో కొనుక్కున్న భూమికి సాక్ష్యమని అది ప్రభుత్వ ఆస్తి కాదని , జగన్ సొంత ఆస్తి అసలే కాదని ఆ పాస్‌బుక్కులపై జగన్ ఫోటోలు వేసుకోవడమేంటని ప్రశ్నించారు జగన్ ఫోటోలను తొలగించి, భారత ప్రభుత్వ రాజముద్రను గౌరవప్రదంగా ముద్రించడం రైతన్న ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం అని అన్నారు సర్వే రాళ్ల పై మీ బొమ్మలు చెక్కించుకోవడానికి 700 కోట్లు తగలేశారని అన్నారు ఆ 700 కోట్లు రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీగా ఇచ్చి ఉంటే ఎంతో మేలు జరిగేదని అన్నారు ఆ రాళ్లను చూసి రైతులు నవ్వుకుంటున్నారని కూటమి ప్రభుత్వం ఆ వృధా ఖర్చుకు స్వస్తి పలికిందని అన్నారు . ఇకపై పొలాల్లో ఉండేది సర్వే నంబర్లు మాత్రమే, ఎవరి ఫోటోలు ఉండవని పేర్కొన్నారు గతంలో రీ-సర్వే పేరుతో రైతుల భూములను ఇష్టం వచ్చినట్లు తారుమారు చేశారని ఆరోపించారు చంద్రబాబు నాయుడు ఎప్పుడూ టెక్నాలజీని రైతు క్షేమం కోసమే వాడతారని గతంలోనే 'మీ భూమి' పోర్టల్ తెచ్చింది ఆయనేనని ఇప్పుడు ఆధునిక పద్ధతుల్లో, ఎటువంటి వివాదాలు లేని భూ యాజమాన్యాన్ని రైతులకు అందిస్తామని అన్నారు . అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందిస్తూనే, వారి భూములకు రక్షణ కవచంలా కూటమి ప్రభుత్వం నిలుస్తున్నది పేర్కొన్నారు గత ప్రభుత్వం రైతులను ఓటు బ్యాంకులా చూసింది, కానీ కూటమి ప్రభుత్వం రైతులను రాష్ట్రానికి వెన్నెముకగా చూస్తోందని రాబోయే రోజుల్లో వ్యవసాయాన్ని పండుగలా మారుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు మండలి రామమోహన రావు,అవనిగడ్డ క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ,అశ్వరావుపాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు,రాజశేఖర స్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రామమోహనరావు పార్టీ నాయకులు కంచర్ల ఆనంద్, నాగిడి రాంబాబు,ముళ్లపూడి శ్రీనివాసరావు,కొల్లూరి వాసు,కొండవీటి గోవింద్,నాగిడి సుబ్రహ్మణ్యం,పాటిబండ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు



# కృష్ణాజిల్లా కలెక్టర్ మరియు ఎస్పీని అవమానించిన ఐఏఎస్ కార్తికేయను విధులు నుంచి తప్పించాలి....

**– మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్**

**మచిలీపట్నం, మార్చి 4 లక్ష్యం న్యూస్**



నీతి నిజాయితీతో విధులు నిర్వహిస్తూ జిల్లా ప్రజల మన్ననలు పొందుతున్న కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీని మరియు శాంతి భద్రతల పరిరక్షణలో ముందస్తులో ఉన్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ను గన్నవరం ఎయిర్పోర్ట్ లో అవమానించిన ముఖ్యమంత్రి కార్యదర్శి కార్తికేయ ఐఏఎస్ ను తక్షణమే విజయం నుంచి తప్పించి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. బుధవారం మచిలీపట్నంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కార్తికేయ చర్యలను బాలాజీ తీవ్రంగా ఖండించారు. బాధ్యతగల పదవిలో ఉన్న వ్యక్తి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని బాలాజీ సూచించారు. జిల్లా కలెక్టర్ డ్రెస్ కోడ్ గురించి మాట్లాడే హక్కు కార్తికేయకు లేదని బాలాజీ అన్నారు. జిల్లా కలెక్టర్ కొరియర్ లో బూట్లు పంపడం కార్తికేయ ఆహంభావానికి పరాకాష్ట అని బాలాజీ అన్నారు. ప్రతిరోజు అన్ని రంగాలలో జిల్లాలో అభివృద్ధి పదంలో నడిపిస్తున్న నిజాయితీ అధికారి డీకే బాలాజీ అని బాలాజీ అన్నారు. జిల్లా ఎస్పీగా పదవి స్వీకరించిన నాటి నుండి జిల్లాలో శాంతి పద్ధతులు కాపాడుతూ ప్రజలకు కొండంత ధైర్యాన్ని ఇస్తున్న జిల్లా ఎస్పీ విద్యాసాగర్ ను అవమానించడం ఎంతవరకు సమంజసం అని బాలాజీ ప్రశ్నించారు. కార్తికేయ అసభ్యకర పదజాలం జిల్లా ప్రజలను అవమానించినట్లు నని బాలాజీ అన్నారు తక్షణమే కార్తికేయ బేషరతుగా జిల్లా ఎస్పీ జిల్లా కలెక్టర్ కు క్షమాపణలు చెప్పాలని, కార్తికేయను పదవి నుంచి బదిలీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను బాలాజీ డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోంది

**– నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్**
**– మాజేరులో మినుములు, పెసల కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**చల్లపల్లి: మార్చి 4 లక్ష్యం న్యూస్**

కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం కొత్తమాజేరులోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో మార్క్ ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో మినుములు, పెసల కొనుగోలు కేంద్రాన్ని మార్క్ ఫెడ్ డీఎం విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ ప్రభుత్వం మార్కెట్లో మినుములు, పెసల ధరల నియంత్రణకు కనీస మద్దతు ధర ప్రకటించి, కొనుగోళ్లు ప్రారంభించినట్లు తెలిపారు. పెసలు క్వింటాలుకు రూ.8,768లు, మినుములు క్వింటాలుకు రూ.7,800లు ధర చెల్లిస్తుందని వివరించారు. ఈ సీజనులో ఇప్పటివరకు చల్లపల్లి మండలంలో రూ.45కోట్లకు పైగా ధాన్యం సొమ్ము రైతు ఖాతాలకు జమ చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పెట్టుబడి సహాయం అన్నదాత సుఖీభవ ద్వారా మండలంలో 4,876 మంది రైతులకు రూ.2.43కోట్లు, పీఎం కిసాన్ ద్వారా రూ.96లక్షలు అందించినట్లు తెలిపారు. డ్రోన్ల కొనుగోలుకు



ప్రభుత్వం మూడు సంఘాలకు రూ.29.40 లక్షలు సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఇవే కాకుండా సబ్సిడీపై మినుము విత్తనాలు, కలుపు మందులు, వేప నూనె, పురుగు మందులు అందించినట్లు తెలిపారు. మార్క్ ఫెడ్ డీఎం మురళీ కిషోర్ మాట్లాడుతూ మాజేరులో 300 ఎకరాల్లో పెసలు సాగు చేసిన నేపథ్యంలో ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మినుములు, పెసల కొనుగోలు, సొమ్ము చెల్లింపుల గురించి రైతులకు వివరించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి కే.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ తోట కనకదుర్గ, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పీఏసీఎస్ చైర్మన్ తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు, సీఈఓ ఎస్.ఎస్.చక్రపాణి, గ్రామ ప్రముఖులు కళ్లేపల్లి లక్ష్మీనారాయణ, నారాయణ సేవా సమితి నిర్వాహకులు శ్రీకాంత్, గోపాలమిత్ర ఎఫ్.పీ.సీ చైర్మన్ మాలెంపాటి రంగారావు, లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు బండి నాగార్జున, నాయకులు యడ్లపల్లి బుజ్జి, బొర్రా అగ్గిరాముడు, కమ్మిలి పెదబాబు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్ఓ, ఆయా శాఖల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# రేపు టెన్త్ హాల్టికెట్లు విడుదల

## మనమిత్ర వాట్సప్ లో డౌన్లోడ్ కు అవకాశం



పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 16 నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో విద్యార్థుల హాల్టికెట్లు రేపు టెన్త్ హాల్టికెట్లు విడుదల చేస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు కె.వి. శ్రీనివాసు లురెడ్డి వెల్లడించారు. అధికారిక వెబ్సైట్ www.bse.ap.gov.in, మన మిత్ర' వాట్సప్ నంబరు 9552300009, పాఠశాల విద్యాశాఖ లీప్ యాప్ నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. లేదంటే సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సంప్రదించాలని తెలిపారు. ఎస్ఎస్సీ హాల్ టికెట్లు పంపిణీకి, డౌన్లోడ్ కు బోర్డు ఎలాంటి ప్రైవేట్ ఏజెన్సీకి, థర్డ్ పార్టీ వెబ్సైట్లకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఇలాంటి వాటి ద్వారా హాల్టికెట్లు డౌన్లోడ్ చెయ్యవద్దని విద్యార్థులకు సూచించారు.

# శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి సేవలో విక్కుర్తి.



**మోపిదేవి మార్చి 4 లక్ష్యం న్యూస్**

మోపిదేవి మండలంలోని పెదప్రోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారిని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు, విక్కుర్తి వీరరాఘవయ్య ఫౌండేషన్ చైర్మన్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు దర్శించుకున్నారు.శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి వార్షిక జాతర మహోత్సవం బుధవారం నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకుల ఆహ్వానం మేరకు బుధవారం ఉదయం విక్కుర్తి శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని, పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ కార్యదర్శి కూరపాటి కోటేశ్వరరావు దంపతులు విక్కుర్తి శ్రీనివాస్, విక్కుర్తి రాంబాబు సోదరులను ఆలయ మర్యాదలతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.ఆలయాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఆలయ కమిటీ కార్యదర్శి కూరపాటి కోటేశ్వరరావును శ్రీనివాస్ అభినందించారు. ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విక్కుర్తి శ్రీనివాస్ కు కోటేశ్వరరావు వివరించారు.కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాదెళ్ళ శరత్ చంద్ర బాబు, సర్పంచ్ పోలిమెట్ల యేసుబాబు, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, బిజెపి జిల్లా కార్యదర్శి వేములపల్లి శ్రీహరి, గౌరం హర్షవర్ధన్, మేకా శ్రీనివాసరావు, పులిగడ్డ చంద్ర, యడ్ల శేషు,పులిగడ్డ చంద్ర , రేపల్లె ఈశ్వరరావు, పున్నయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడ రాఘవయ్య పార్క్ దగ్గర నుంచి తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం వరకు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**విజయవాడ మార్చి 4 లక్ష్యం న్యూస్**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు పెన్షన్ అమలు చేయాలని, మీడియా అకాడమీకి గవర్నర్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులో వృద్ధాశ్రమం ఏర్పాటు వంటి మరెన్నో ఇతర సమస్యలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుందాం అనే అంశంపై మరి కొద్ది సేపట్లో తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భారీ బహిరంగ సభ

# విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకే ఎస్ ఎల్ సి 2.0.

**అవనిగడ్డ,మార్చి-4,లక్ష్యం న్యూస్:**

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించేందుకే స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ఎల్ సి)2.0 నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ చందన బాబురావు, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి అన్నారు. బుధవారం అవనిగడ్డ నారాయణ ఈ టెక్నో స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ఎల్ సి) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తన అభ్యాస పురోగతి, నైపుణ్యాలు, అకడమిక్ ప్రగతి, భవిష్యత్తు లక్ష్యాలను తల్లిదండ్రుల ముందు వివరించడంతోపాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించబడతాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శనలపై విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు ఇలాంటి వినూత్న కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులకు నిరంతర మార్గ నిర్దేశం అందిస్తూ వారి ప్రతిభను వెలికి తీయడంలో పాత్ర పోషించారు అని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి విద్యార్థి కేంద్రిత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపల్ విద్యార్థుల తల్లిదండ్రులకు



వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల క్లస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ బాబురావు,ఈ చాంప్స్ =&ణ హెడ్ వాణి, ఏ.ఓ =ఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు,కోఆర్డినేటర్ లియోని, వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, ఇతర పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రణాళికతో నిర్వహించాలి

## -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**చల్లపల్లి మార్చి 4 లక్ష్యం న్యూస్**



: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రణాళికతో నిర్వహించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం సాయంత్రం చల్లపల్లిలోని మండల జనసేన పార్టీ కార్యాలయంలో ఉద్యమి సభ్యత్వ నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సభ్యత్వ నమోదు చురుకుగా నిర్వహించాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న సాధకులు ప్రణాళిక రూపొందించుకొని లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ ఎస్సీ నాయకులు రాయవరపు నాంచారయ్య తన సభ్యత్వం ఎమ్మెల్యే చేతులమీదుగా రెన్యూవల్ చేయించుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, టౌన్ పార్టీ అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, మండల ప్రధాన కార్యదర్శి తోట మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు ఉరిమి మణికాంత్, ఏఎంసీ డైరెక్టర్ సూదాని నందగోపాల్, పార్టీ నాయకులు అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్ (ప్రెస్ పూర్ణ), మడమల రంజిత్ కుమార్, సూదాని పూర్ణ, గోళ్ళ ప్రసాద్, గంగిశెట్టి బాబూ రాజేంద్ర, మట్టా చిన్నా, షేక్ నసీంఘోరీ, పసుపులేటి రవికుమార్, మిరియాల జితేంద్ర, రాయవరపు నాంచారయ్య, పసుపులేటి శ్రీను, సిద్ధినేని రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బౌన్సర్లపై జర్నలిస్టుల ఫిర్యాదు



**(టంగుటూరు) కొండేపి మార్చ్ 4 లక్ష్యం న్యూస్:**
ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహి స్తున్న ఈవెంట్ ను న్యూస్ కవరేజ్ కోసం వెళ్లిన మీడియా ప్రతినిధులపై బౌన్సర్లు దురుసుగా ప్రవర్తించటంతో వారిపై టంగుటూరు పోలీస్ స్టేషన్ లో వీడియో జర్నలిస్టులందరూ ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితేఒంగోలు సమీపంలో ఉన్నటువంటి ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫేస్ట్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సినీ గాయకురాలు,ప్రజా ప్రతినిధులు, స్థానిక రాజకీయ నాయకులు వస్తున్నారని సమాచారంతో మీడియా కవరేజ్ నిమిత్తం అక్కడకు జర్నలిస్టులందరూ వెళ్లడం జరిగింది. కార్యక్రమం కవరేజ్ కోసం కెమెరాలతో చిత్రీకిస్తున్న సందర్భంలో ఈవెంట్ ఆర్గనైజర్ వీడియోలు తీయొద్దు అనే అభ్యంతరం చెబుతూ, అంతేకాకుండా ఓ పబ్లిక్ ఫిగర్ లేదా ప్రజా ప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమం లో జర్నలిస్టులు తప్పక హాజరు అవుతారు అనే కనీస జ్ఞానం లేకుండా సదరు ఈవెంట్ మేనేజర్ అసలు మిమ్ములను ఎవరు పిలిచారు అనిశృతి మించి దుర్భాషలాడటం., అంతేకాక ఒక లోకల్ ఛానల్ కెమెరామెన్ ను బౌన్సర్లతో దురుసుగా పంపించేయండంతో సమస్య ప్రారంభమయ్యింది.ఇంత జరుగుతున్న కాలేజీ యాజమాన్యం కానీ అక్కడే ఉన్న సిబ్బంది చోద్యం చూసారే తప్ప ఎవరు సర్ది చెప్పేందుకు ప్రయత్నించలేదు.జర్నలిస్టులందరూ టంగుటూరు పోలీస్ స్టేషన్లో సదరు బౌన్సర్లు పై ఫిర్యాదు చేశారు.సంఘటనపై విచరణ చేపట్టి ఈవెంట్ ఆర్గనైజర్ మరియు బౌన్సర్స్ పై కేసు నమోదు చేసి ఇలాంటి పరిణామాలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని జర్నలిస్టు మిత్రులు కోరుకుంటున్నారు.


# తల్లి ఒడిలో ఉండాల్సిన పాప...ముళ్ల పొదల్లో లభ్యం..!

-నాయుడుపేట చంద్రబాబు నాయుడు కాలనీలో ఘటన.
-సమాచారం తెలుసుకున్న ఐ.సి.డి.ఎస్.అధికారులు.
-చికిత్స కోసం పసికందును పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.
-పసికందును తిరుపతిలోని శిశు సంరక్షణ శాలకు తరలింపు.
-నాయుడుపేట సి.డి.పి.ఓ ఉమామహేశ్వరి.



**లక్ష్యం న్యూస్(నాయుడుపేట) మార్చి 04.**
నాయుడుపేట పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీ ప్రాంతంలో ఓ పసికందును తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ముళ్లపొదల వద్ద వదిలి వెళ్ళినట్లు సంఘటన నాయుడుపేటలో చోటుచేసుకుంది..బుధవారం సి.డి.పి.ఓ ఉమా మహేశ్వరి వివరాల మేరకు తిరుపతి జిల్లాలోని నాయుడుపేట పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీలో ఓ పసికందును వదిలి వెళ్లినట్లు తెలిపారు..పసికందు అర్ధనాదాలు విన్న కొందరు హక్కున చేర్చుకుని పాప ప్రాణాన్ని కాపాడడం జరిగిందన్నారు..వెంటనే మాకు సమాచారం అందడంతో ఆ పసికందు పాపను నాయుడుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి తక్షణమే వైద్య పరీక్షలు నిర్వహించారు..చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో తాత్కాలిక సంరక్షణ, భద్రతను కలిపిస్తున్నట్లు ఆమె తెలిపారు..ప్రస్తుతం పాప పసికందు శిశువు క్షేమంగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు..ఈ పసికందు ఘటనపై పూర్తి మరిన్ని వివరాలు తెలుసుకొని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు..

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**పెడన మార్చి 4 లక్ష్యం న్యూస్**
పెడన నియోజకవర్గం లో పెడన మండలంలో రు" 3,05,725 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదగా ఇంటింటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గున్నారు.

### ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న

# యుద్ధోన్మాద సైనిక దాడులను ఖండిద్దాం

## - స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చల్లపల్లి విజయ

విజయవాడ మార్చి 4 లక్ష్యం న్యూస్
అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై సైనిక దాడి జరిపి ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా ఖొమేనీని హత్య చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఇరాన్ పై జరిపిన వైమానిక, క్షిపణి దాడుల్లో వందలాది మంది సాధారణ ప్రజలు, మహిళలు, పిల్లలు మరణించారు, తీవ్రంగా గాయపడ్డారు. కొద్ది వారాల క్రితం వెనిజులా దేశంపై దాడిచేసి దేశాధ్యక్షుడ్ని, ఆయన భార్యని బంధించి తెచ్చారు. వెనిజులా వనరులపై తనదే పెత్తనం అన్నట్టు భయపెడుతున్నారు. ఇప్పుడు స్వతంత్ర దేశంగా ఉన్న ఇరాన్ పై వైమానిక, క్షిపణులతో బాంబు దాడులు చేసి, ఆ దేశ ప్రధాన నాయకులను హతమార్చడం ద్వారా అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఏమాత్రం లెక్కచెయ్యకుండా ఉల్లంఘిస్తున్నారు. పాలస్తీనా ప్రజలను వారి సొంత గడ్డపైనే కాందిశీకుల్ని చేశారు. ఆయిల్, ఇతర వనరులను కొల్లగొట్టడంలో, ఆయుధ వ్యాపార విస్తరణలో ప్రపంచ దేశాలపై తమ ఆధిపత్యం కోసం సామ్రాజ్యవాద దోపిడీ శక్తులు నిరంతరం ప్రయత్నిస్తున్నాయి. యుద్ధోన్మాద హంతక దాడులు చేస్తూ ప్రజల జీవితాలను విధ్వంసం చేస్తున్నారు. అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న ఈ మానవ హననానికి వాటి మిత్రదేశాల పేరుతో బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు వంత పాడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ దేశాల్లోని ప్రజలు, శ్రమజీవులు, మహిళలు మానవాళికి మొత్తంగా శత్రువులెవరనే విషయం ఆలోచించాలి.ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయెల్ సాగిస్తున్న ఈ యుద్ధోన్మాద దాడులకు వ్యతిరేకంగా ప్రపంచ శాంతిని కోరుకునే ప్రజాస్వామ్య శక్తులందరూ ఇరాన్ ప్రజలకు సంఘీభావంగా నిలవాల్సిన అవసరం ఉంది. కానీ భారత ప్రభుత్వం ఇజ్రాయెల్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, ఈ హత్యాకాండను ఖండించకుండా మౌనం వహిస్తున్నది. దశాబ్దాలుగా మిత్రదేశంగా ఉన్న ఇరాన్ ప్రజల గురించి ఆలోచించకుండా ఖోమైనీ మనదేశ అంతరంగిక విషయాల్లో జోక్యంచేసుకున్నాడని కుంటిసాకులు వార్తలుగా ప్రచారం చేస్తున్నారు.దశాబ్దాలుగా ఇరాన్ వివిధ రూపాల్లో ఆర్థిక ఆంక్షలు, హత్యలు, సైనిక దాడులను ఎదుర్కొంటూ స్వతంత్ర దేశంగా తన మనుగడను సాగిస్తున్నది. పశ్చిమాసియా దేశాలపై తమ ఆధిపత్యాన్ని పెంచుకోవడంలో భాగంగానే ఇప్పుడు నేరుగా ఇరాన్ పై యుద్ధానికి దిగి, హంతక దాడులు సాగిస్తున్నారు. తనకు లొంగని దేశాల నేతలను ఉరి తీయడం, హత్యలు చేయడం, శిక్షలు విధించడం, అమెరికన్ సామ్రాజ్యవాదులకు కొత్తేమీ కాదు. తన మాట వినని అన్ని దేశాలపై ఆంక్షలు విధిస్తానని, యుద్ధాలకు సిద్ధమని బెదిరిస్తున్నది. పాలస్తీనా మహిళలు, పిల్లలపై ఊచకోత సాగిస్తూనే ఉన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో యుద్ధాలు జరిగినా ఎల్లప్పుడూ మహిళలు, పిల్లలే దానికి అంతిమ బాధితులుగా వుంటారు. యుద్ధోన్మాది, ప్రపంచ టెర్రరిస్టు అమెరికా, ఇజ్రాయెల్ నేడు ఇరాన్ పై సాగిస్తున్న హంతక దాడులను మహిళలందరూ వ్యతిరేకించాలి. ప్రపంచ దేశాల్లోని సహజ వనరులపై, సంపదలపై ఆధిపత్యం కోసం సామ్రాజ్యవాదులు సాగిస్తున్న దురాక్రమణ దాడులను యుద్ధాలను తీవ్రంగా వ్యతిరేకిద్దాం. ఇరాన్ ప్రజలకు సంఘీభావంగా నిలుద్దాం.

# ముచ్చు వారి వివాహా వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన -యువ నాయకులు సింహాద్రి వికాస్



**చల్లపల్లి మార్చి 4 లక్ష్యం న్యూస్**
చల్లపల్లి మండలం, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రామానగరానికి చెందిన ముచ్చు వెంకట శ్రీనివాసరావు - శ్రీమతి సుజాత గార్ల కుమారుడి వివాహం సందర్భంగా రామానగరం రాణి దేవి కళ్యాణ మండపం నందు జరిగిన ఈ వివాహ వేడుకలు పాల్గొని నూతన వధూవరులు ముచ్చు లక్ష్మణ తేజ(రవితేజ) - రేణుక నూతన దంపతులను ఆశీర్వదించి తన శుభాశీస్సులు తెలియజేసిన అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సింహాద్రి రమేష్ బాబు గారి తనయులు యువ నాయకులు సింహాద్రి వికాస్ గారు...ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ(నాని), లక్ష్మీపురం 8వ వార్డు మెంబర్ మరియు వైఎస్ఆర్సీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పేరే శివరామ్, రాష్ట్ర ముదిరాజ్ యూత్ ఉపాధ్యక్షులు మరియు వైఎస్ఆర్సీపీ జిల్లా బీసీ సెల్ సెక్రటరీ నాయుడు పెద్దారెడ్డి(చంద్రశేఖర్), వైఎస్ఆర్సీపీ నాయకులు ముచ్చు శ్రీనివాసరావు, ముచ్చు భానుప్రకాష్, పేరుబోయిన వీరాంజనేయులు, పేరుబోయిన ఫణి కుమార్, అబ్దుల్ నజీర్, శీరం బాబి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### అక్రమంగా మట్టి తొలుతున్న

# టిప్పర్లు సీజ్-కేసులు నమోదు



**కొల్లిపర మార్చి 04 (లక్ష్యం న్యూస్)**
ఈరోజు ఉదయం మండలంలోని ఉద్దండరాయుని పాలెం నుండి వల్లభాపురం గ్రామానికి నల్ల మట్టి అక్రమంగా తోలుతున్నారని సమాచారం మేరకు కొల్లిపర ఎస్సై యన్.సి ప్రసాద్ ,ూూ× లు పోతురాజు మరియు ప్రసాద్ లతో వెళ్లి వల్లభాపురం లో మట్టి కారుస్తుండగా 4 మట్టి కార్చిన టిప్పర్లు మరియు 2 లోడ్ తో ఉన్న టిప్పర్లు మొత్తం 6 టిప్పర్లను సీజ్ చేసి వారి మీద కేసు నమోదు చేయడమైనది.

# వైయస్ షర్మిల కృష్ణాజిల్లా పర్యటన..



**మచిలీపట్నం మార్చి 4 లక్ష్యం న్యూస్**
మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె, ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల మార్చి 6న కృష్ణా జిల్లా లో పర్యటించనున్నారని ఓబీసీ చైర్మన్ సొంటి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్ షర్మిల రెడ్డి మార్చి 6 తేదీన అవనిగడ్డ, గుడివాడ నియోజకవర్గాలలో పర్యటిస్తారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు, షర్మిల అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు....

# యల్.బి.ఆర్.సి.ఈ ఎన్ .ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా స్థాయి పార్లమెంటు





**మైలవరం, మార్చి :4 లక్ష్యం ప్రతినిధి (జే ప్రకాష్ )**
స్థానిక లకి రెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ లో "వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ - 2026" కార్యక్రమాన్ని మార్చి 4 వ తేదీన లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యన్.యస్.యస్. యూనిట్ మరియు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు మాట్లాడుతూ ఈ యూత్ పార్లమెంట్--2026లో 18 నుంచి 25 సంవత్సరాలు వయస్సు కలిగిన ఎన్టీఆర్ జిల్లా లో ఉన్నా వివిధ కళాశాలకు చెందిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని అయన తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి సుంకర రాము మాట్లాడుతూ "50 ఇయర్స్ ఆఫ్ ఎమర్జెన్సీ: లెసన్స్ ఫర్ ఇండియన్ డెమాక్రసీ" అంశంపై విద్యార్థులు ప్రసంగించారు అని అయన తెలిపారు మరియు ఎన్టీఆర్ జిల్లా నుంచి ప్రతిభ కనబరిచిన 5 మంది యువతను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా శివ హరి ప్రసాద్ మరియు,ఎన్టీఆర్ జిల్లా యువజన అధికారి సుంకర రాము వినోద్ కుమార్, శ్రీ యస్.ఉమామహేశ్వర రెడ్డి, కళాశాల యన్.యస్.యస్. వాలంటీర్స్ పాల్గొన్నారు. పోటీల్లో విజేతలు వీరే..ప్రసంగ పోటీల్లోపి.స్నేహ బిందు(LBRCE),కె. యుక్త శ్రీ అన్నపూర్ణ (LBRCE), ఏ.లక్ష్మీ శ్రావ్య(SRKT), వెంకట ప్రకాష్ షేక్.హాఫీజున్నిస నిలిచారు. వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు.

# విశాఖపట్నం రుషికొండ భవంతులను స్టేట్ మ్యూజియంగా మార్చాలి

## -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



అవనిగడ్డ: విశాఖపట్నం రుషికొండ భవంతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ 'స్టేట్ మ్యూజియం'గా మార్చాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో భాషా సాంస్కృతిక, పర్యాటక శాఖపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా నిధుల కొరతతో స్టేట్ మ్యూజియం నిర్మాణం జరగలేదన్నారు. తెలంగాణా నుంచి రాష్ట్రానికి సంబంధించిన 50వేలకు పైగా పురావస్తు వస్తువులు రుషికొండ భవంతుల్లో ప్రదర్శనకు ఉంచి భావితరాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర తెలుసుకునే వేదికలా ఆయా భవనాలను స్టేట్ మ్యూజియంగా మార్చాలని ప్రతిపాదించారు.

# మున్సిపల్ మేనేజర్‌గా ఎస్ బెయిలీబాబు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**
మాచర్ల మున్సిపల్ మేనేజర్‌గా ఎస్ బెయిలీబాబు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు మేనేజర్‌గా పని చేసిన చాంద్‌బాషా నందికోట్కూర్‌కు బదిలీ కాగ నందికోట్కూర్ మున్సిపాలిటీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బెయిలీబాబు మాచర్లకు మ్యూచ్‌వల్ బదిలీపై వచ్చారు. కమీషనర్ వేణుబాబు వద్ద రిపోర్ట్ చేసి ఆయన బుధవారం నుండి విధులు చేపట్టారు.



## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.సూళ్లూరుపేట జనసేన పార్టీ ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్.



**లక్ష్యం న్యూస్( నాయుడుపేట )మార్చి04.**

జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్,నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ పిలుపునిచ్చారు.బుధవారం ఆయన తడ మండలంలోని తడ కండ్రిగ గ్రామ పంచాయితీలో జనసేన పార్టీ ఉద్యమి నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న పలువురు జనసేన ఉద్యమి నమోదు చేయించుకున్నారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలో విస్తృతంగా జనసేన పార్టీ ఉద్యమి నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.జనసేన పార్టీ ఉద్యమి నమోదు చేయించుకున్న వారికి పార్టీలో గుర్తింపు తోపాటు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కలుగుతుందని తెలియజేశారు.ఉత్సాహవంతులైన యువతను పార్టీ ఆహ్వానిస్తుందని అన్నారు.పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు,నాయకులకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తడ మండల జనసేన పార్టీ నాయకులు గురురాజు,కుమరేష్, గురు,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధికి శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేయాలి



ఘంటసాల: పర్యాటక రంగ అభివృద్ధి కోసం ఘంటసాలలోని శయన బుద్ధ ప్రాజెక్టు పూర్తి చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మంజూరు చేసిన ఈ ప్రాజెక్టు వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యమునకు గురైందన్నారు. చరిత్ర తెలియని పాలకుడు జగన్మోహనరెడ్డి అన్నారు. విధ్వంశకునిగా జగన్మోహనరెడ్డి చరిత్రకు ఎక్కారని తెలిపారు. ఆయన హయాంలో పర్యాటక రంగం కూడా విధ్వంసమైందన్నారు. ఈ క్రమంలో అసంపూర్తిగా నిలిచిన శయన బుద్ధ ప్రాజెక్టును కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర పర్యాటక శాఖ ద్వారా పూర్తి చేయాలని బుద్ధప్రసాద్ అసెంబ్లీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పందిళ్ళపల్లిలో ఉద్యమి



**చీరాల మార్చి 4 లక్ష్యం న్యూస్:**

ఉద్యమి పేరుతో జనసేన పార్టీ వారు నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం చీరాల నియోజకవర్గ పరిధిలోని పందిళ్ళపల్లిలో చేపట్టారు.జనసేన పార్టీ యువ నాయకుడు వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఉద్యమం సభ్యత్వం తీసుకోవడంలో ప్రజలు ఆసక్తి చూపారని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.యస్ ప్రసాద్, వేటపాలెం మండలాధ్యక్షులు డాక్టర్ ఉగ్గిరాల మార్కండేయులు, పార్టీకి చెందిన పసుపులేటి సాయి, ఐటి కోఆర్డినేటర్ భూపతి మనోజ్, ప్రకాశం జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు కర్ణా కిరణ్ తేజ్, ఇంకా గంటా తేజ, నంద, మైనారిటీ నాయకులు షేక్ భాష, చిన్ని, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8 నుండి శాప్ లీగ్ పోటీలు

**బాపట్ల బ్యూరో మార్చి 4 లక్ష్యం న్యూస్:**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు శాప్ లీగ్ నిర్వహిస్తున్నట్లుగా డి. ఎస్.డి.ఓ. ఎస్ శ్రీనివాసులు బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు. స్థానిక కె వి కే ఇండోర్ స్టేడియంలో 40 సంవత్సరముల పైబడిన పురుషులు, మహిళలకు ఈనెల 8 నుండి సింగిల్స్, డబ్బులు, మిక్స్ డబుల్స్, టెన్నిస్, బ్యాట్మెంట్ విభాగాలలో పోటీలను నిర్వహిస్తున్నట్లుగా వివరించారు. టెన్నిస్ లో 40 ఏళ్లు పైబడిన వారికి, బ్యాట్మెంటన్ విభాగంలో 35 సంవత్సరములు పైబడిన వారికి ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. రెండు విభాగాల్లోనూ గెలుపొందిన మాస్టర్ విజేతలకు వేర్వేరు జిల్లాలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. బ్యాట్మెంటన్ లో మాస్టర్ గా నిల్చినవారు ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లాలో జరిగే పోటీలలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. అలానే టెన్నిస్ పోటీల్లో మాస్టర్స్ కు ఈనెల 22న విజయనగరం జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఆధార్ కార్డుతో స్పోర్ట్స్ డాట్ ఏపీ డాట్ గవర్నమెంట్ ఇన్ అనే వెబ్సైట్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు మరిన్ని వివరాలకు 9985659339 లేదా 98498 36305 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## గర్భస్థ పిండ నిర్ధారణ నేరమని ఫోక్ షో చట్టంపై అవగాహన కార్యక్రమం









**చల్లపల్లి మార్చి 4 లక్ష్యం న్యూస్**

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మొవ్వ ఐసిడిఎస్ సిడిపిఓ విశ్వనాథ ప్రసన్న సూపర్వైజర్ విశ్రాంతమ్మ పరిరక్షణలో బుధవారం చల్లపల్లి మండల పరిధిలోని పాగోలు అంగన్వాడీ కేంద్రంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నేరమని తెలియజేస్తూ ఫోక్ షో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విశ్రాంతమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వలన కలుగు ఇబ్బందులను తెలియజేయడంతో పాటు ఫోక్ షో పై అవగాహన కల్పించారు పలు చట్టాలను తెలియజేయడంతో పాటు ఆ చట్టాలపై అవగాహన కల్పించారు బేటి బచావో బేటి పడావో గురించి వివరించడంతోపాటు బాల్య వివాహాలు చేయటం వలన కలుగు ఇబ్బందులను తెలియజేయడంతో పాటు బాల్య వివాహాలు చట్ట వ్యతిరేకమని వివరించారు ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు వెంటనే అందుబాటులో ఉన్న అంగన్వాడీ కేంద్రానికి లేక ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పోషకాహారం ఎంతో ఉపయోగకరమని గర్భిణీ స్త్రీలు బాలింతలు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు ఎక్కువగా చిరుధాన్యాలు ఆకు కూరలలో పోషకాహారాలు ఉంటాయని సూచించారు ప్రీ స్కూల్ విద్య మాతా శిశు సంరక్షణ బాలింత లు కిషోర్ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అనంతరం కళాభారతి కల్చరల్ సొసైటీ వై వీరయ్య బృందం వారిచే ఆటపాటలతో కూడిన హాస్యపు సన్నివేశాలతో అవగాహన కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కళాజాత విశేషంగా ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఇస్రాంతమ్మ అంగన్వాడీ కార్యకర్తలు జి మహాలక్ష్మి రజిత లతోపాటు తదితరులు పాల్గొన్నారు అలాగే చల్లపల్లి నారాయణరావు నగర్ అంగన్వాడి నెంబర్ 13 లో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ అవగాహన కార్యక్రమంలో బాల్య వివాహల వలన కలుపు ఇబ్బందులను తెలియజేయడంతో పాటు పోషకాహారం తీసుకోవడం వలన కలుగు ఉపయోగాలను వివరించారు అలాగే పలు చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు చట్టాలను వివరించారు ప్రీ స్కూల్ విద్య మాతా శిశు సంరక్షణ బాలింతలో కిషోర్ బాలికలు పై అవగాహన కల్పించడంతో కల్పించడంతోపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆదిలక్ష్మి తో పాటు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అద్దంకి నాంచారమ్మ జాతర మహోత్సవం

## అమ్మవారికి మండలి వెంకట్రామ్ పూజలు







**మోపిదేవి మార్చి 4 లక్ష్యం న్యూస్**

కోరిన కోర్కెలు తీర్చే దైవంగా భక్తుల పూజలు అందుకుంటున్న పెదప్రోలు శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి అమ్మవారి ఆలయ వార్షిక జాతర మహోత్సవం బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. కమిటీ పెద్దల ఆహ్వానం మేరకు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను, అవనిగడ్డ లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామిని అద్దంకి నాంచారమ్మ ఆలయ కమిటీ ఆలయ కమిటీ కార్యదర్శి కే.వీ.ఎన్.కే కోటేశ్వరరావు దంపతులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, పార్టీ నాయకులు కూరేటి రాఘవ, యడ్లపల్లి లక్ష్మణరావు, ఆకుల అజయ్ కుమార్, శ్రీపతి సోమేశ్వరరావు, యడ్లపల్లి నాగమల్లేశ్వరరావు, యన్నం పవన్ సాయి కృష్ణ, యన్నం నాగార్జున, యడ్ల శేషు, గౌరం హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ఖర్చు రోజుకు 7 వేల కోట్లు

**న్యూయార్క్, మార్చి4,లక్ష్యం న్యూస్**

అమెరికా?ఇరాన్ ఘర్షణలు పశ్చిమాసియాలో యుద్ధ ఆందోళనలను పెంచుతున్నాయి. ఫిబ్రవరి 28న మొదలైన యుద్ధం.. మార్చి 3వ తేదీనాటికి తీవ్రరూపం దాల్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ మరణించినా ఇరాన్ పోరాటంలో వెనక్కు తగ్గడం లేదు. ప్రతీకార దాడులు ఉధృతం చేసింది. దీంతో ఈ యుద్ధం నాలుగు వారాలు కొనసాగే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ప్రకటించారు.ఫిబ్రవరి 28, 2026న అమెరికా పరేషన్ ఎపిక్ ఫ్యూరీ పేరుతో అమెరికా ఇరాన్‌పై యుద్ధం ప్రకటించింది. ఇక ఇజ్రాయెల్ ఆపరేషన్ లయన్ రోర్ పేరుతో ఇరాన్ లక్ష్యాలపై గగన, భూ, సముద్ర దాడులు చేసింది. ఇరాన్‌కు చెందిన 11 నౌకలు ధ్వంసమయ్యాయి. ఇరాన్ అణు కార్యకలాపాలను ఆపమని ట్రంప్ హెచ్చరించగా, ఇరాన్ గల్ఫ్ దేశాలు, ఇజ్రాయెల్ స్థావరాలపై ప్రతీకార దాడులు చేసింది.అమెరికా 20కి పైగా ఆయుధ వ్యవస్థలు ఉపయోగిస్తోంది, యుఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి వాహక నౌకలు మోహరించింది. ఇరాన్ హెజ్‌బొల్లా, ఇరాక్ మిలీషియాతో కలిసి డ్రోన్, క్షిపణి దాడులు చేస్తోంది. అమెరికా వైపు 6 మంది సైనికులు మరణించారు, మూడు విమానాలు కూలాయి.యుద్ధం ప్రారంభించి5న తొలి 24 గంటల్లో అమెరికా 779 మిలియన్ డాలర్లు (సుమారు రూ.7 వేల కోట్లు) ఖర్చు చేసింది. ముందస్తు యుద్ధ నౌకల మోహరింపునకు మరో 630 మిలియన్ డాలర్లు అంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు ఖర్చు చేసింది. ఇజ్రాయెల్ మద్దతుకు 21.7 బిలియన్, ఇతర ఆపరేషన్లకు 9?12 బిలియన్ డాలర్లు వెచ్చించింది. మొత్తం 31?33 బిలియన్ డాలర్లు ఖర్చు చేసిందిట్రంప్ నాలుగైదు వారాలు యుద్ధం కనొసాగుతుందని ప్రకటించారు. అవసరమైతే భూదాడులు చేస్తామని ప్రకటించారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ అమెరికాకు మద్దతు ప్రకటించాయి. అయితే అమెరికా వద్ద క్షిపణి రక్షణ వ్యవస్థలు పరిమితం, ఉక్రెయిన్, ఆసియాకు పంపించారు. యుద్ధం సుదీర్ఘంగా కొనసాగితే నష్టాలు పెరిగి రక్షణ బడ్జెట్ 1.5 ట్రిలియన్ డాలర్లకు పెరగవచ్చు.ఆయుధ నష్టాలు, సాంకేతిక లోపాలు ఆందోళనకరం. ఇరాన్ సైప్రస్, గల్ఫ్ లక్ష్యాలపై దాడులు పెంచుతోంది. జెనీవాలో పరోక్ష చర్చలు జరుగుతున్నా, యుద్ధం అనివార్యమని ట్రంప్ హెచ్చరిస్తున్నారు.



దీర్ఘకాలం కొనసాగే అవకాశం

అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ పెట్టిన అణుచిచ్చు.. నాలుగు రోజులుగా గల్ఫ్ దేశాలను దహించి వేస్తోంది. మొన్నటి వరకు కలిసి ఉన్న దేశాలు ఇప్పుడు పరస్పర దాడులతో ఆందోళన చెందుతున్నాయి. ఇరాన్ అణు కార్యక్రమాలు ఆపాలని డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై చేపట్టిన 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్ సుప్రీం లీడర్ హయతుల్లా ఖమేనీ మరణించాడు. దీంతో ఇరాన్ ప్రతిదాడులు చేస్తోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు, ఇజ్రాయెల్‌ను టార్గెట్ చేసింది. దీంతో అమెరికా అప్రమత్తమైంది. ఈ యుద్ధం ఇప్పుడే ముగియదని మరో నాలుగు నుంచి ఐదు వారాలు కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించారు. ఇరాన్ అణ్వాయుధాల తయారీని ఆపకపోవటం, అమెరికా ఆస్తులను లక్ష్యంగా చేసుకునే సామర్థ్యం గల క్షిపణులను కలిగి ఉంచటంతో ఈ దాడులు తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. మునుపటి హెచ్చరికలను ఇరాన్ నిర్లక్ష్యం చేసినందుకు దాని మిసైల్ వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రధాన లక్ష్యమని ట్రంప్ హెచ్చరించారు.ఇరాన్ అణ్వాయుధాల కార్యక్రమాన్ని పూర్తిగా అంగీకరించడం లేదని, దాని కొనసాగడం ప్రపంచ భద్రతకు తీవ్ర ముప్పుగా మారుతోందని ట్రంప్ వాదించారు. ఇరాన్ దగ్గర అమెరికా స్థావరాలు, ఆర్థిక మూలాలపై దాడి చేసే దీర్ఘ పరిధి క్షిపణులు ఉన్నాయని, వాటిని నాశనం చేయడమే ఈ ఆపరేషన్ ఉద్దేశమని చెప్పారు. ఇరాన్‌కు ఇచ్చిన మునుపటి హెచ్చరికలను బేఖాతరుగా పట్టించుకోవడం ఈ దీర్ఘకాల దాడులకు కారణమని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత దాడులు మరో నాలుగు నుంచి ఐదు వారాలు పరిమితి లేకుండా సాగుతాయని అమెరికా రక్షణ మంత్రి కూడా ప్రకటించారు. ఇప్పటికే ఇరాన్‌లో 200 మంది మరణించినా, ఇరాన్ రిపబ్లిక్ గార్డ్ కార్ప్స్(ఐఆర్‌జీసీ), మిలిటరీ దళాలు ఆయుధాలు వదలితే క్షమించి వదిలేస్తామని ట్రంప్ పిలుపునిచ్చారు. లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని, దౌత్య మార్గాలు తెరిచే ఉన్నా సైనిక చర్యలు ప్రధానమని చెప్పారు. అమెరికా సైనికుల్లో కొందరు మరణించినా యుద్ధం ముందుకే సాగుతుందని ఆయన ధైర్యంగా ప్రకటించారు.ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ, మాజీ ప్రధాని మరణాల తర్వాత అమెరికా?ఇజ్రాయెల్ సంయుక్త దాడులు బాలిస్టిక్ మిసైల్ కేంద్రాలు, అణు స్థావరాలపై బిట్ స్టెల్త్ బాంబర్లతో జరుగుతున్నాయి. ఇరాన్ ప్రతిదాడులు యూఏఈ, ఖతార్‌లోని అమెరికా బేస్‌లపై కురిపించగా, ముగ్గురు అమెరికన్ సైనికులు మరణించారు. ఈ ఆపరేషన్ ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని పూర్తిగా బలహీనపరచడానికి రూపొందించబడిందని అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది.ఇరాన్ అణు కార్యక్రమం ప్రపంచ భద్రతకు హెచ్చరిక సంకేతాలు ఇస్తోందని ట్రంప్ వాదనలు సూచిస్తున్నాయి. మిసైల్ వ్యవస్థ ధ్వంసం ద్వారా ఇరాన్ ప్రాంతీయ ఆధిపత్యాన్ని అరికట్టాలనే ఉద్దేశం స్పష్టంగా కనిపిస్తోంది. దీర్ఘకాల దాడులు మధ్యప్రాచ్య ఆర్థిక వ్యవస్థలు, చమురు ధరలను ప్రభావితం చేస్తాయి. ఓమాన్ మధ్యవర్తిత్వంతో జెనీవాలో జరిగే చర్చలు సఫలమైతే యుద్ధం ఆగే అవకాశం ఉంది. మరోవైపు రష్యా, చైనా దాడులను వెంటనే ఆపమని పిలుపునిచ్చాయి. యూరోపియన్ యూనియన్ శాంతి చర్చలకు మద్దతు తెలపడంతోపాటు అణు అంబాగోచా భయం వ్యక్తం చేసింది.

# యువతకు ఉపాధి, సాంస్కృతిక, చారిత్రక వారసత్వ పారంపర్య కొనసాగింపే పర్యాటక రంగాభివృద్ధి ప్రధాన లక్ష్యం - మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి

- ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక టూరిజం పాలసీ పర్యాటకాభివృద్ధికి దోహదపడుతుంది.
- ప్రభుత్వం ఆకర్షించిన పెట్టుబడుల్లో 28వేల కోట్లు పర్యాటకరంగం పరిధిలోనివే.
- ఈ పెట్టుబడులతో 1,22,000లకు పైగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి.
- ప్రభుత్వం పర్యాటక రంగానికి నిధులు పెంచి, కొండవీడు వంటి ప్రదేశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.
- కొండవీడు కోటకున్న చారిత్రక, సాంస్కృతిక ప్రాశస్త్యం, పర్యాటక అనుకూలతలు మరే ప్రదేశానికి లేవు.
- కొండవీడును ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న ముఖ్యమంత్రి హామీ నెరవేర్చాల్సిన సమయం వచ్చింది.
- కళలకు పుట్టిల్లు అయిన చిలకలూరిపేటలో గతంలో నిర్మించాలనుకున్న ఆడిటోరియం నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే పూర్తిచేయాలి.



**చిలకలూరిపేట మార్చి- 04 (లక్ష్యం న్యూస్)**
రాష్ట్ర పర్యాటక రంగాన్ని 2027 నాటికి దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలపాలన్న గొప్ప ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని, దానిలో భాగంగానే కూటమిప్రభుత్వం పర్యాటక రంగాభివృద్ధికి ప్రత్యేక టూరిజం పాలసీ ప్రకటించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు.బుధవారం శాసనసభలో బడ్జెట్లో పర్యాటక రంగానికి కేటాయించిన నిధులు - భవిష్యత్ లక్ష్యాలు అన్న అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ప్రత్తిపాటి మాట్లాడారు.

## రాష్ట్ర పర్యాటక రంగాభివృద్ధికి సమగ్ర టూరిజం పాలసీ

రాష్ట్రాభివృద్ధిలో పర్యాటకానిది కీలక పాత్ర అని, పర్యాటకం అంటే కేవలం టూరిస్టులను ఆకర్షించడమే కాదని, స్థానిక యువతకు ఉపాధి, సాంస్కృతిక, చారిత్రక, వారసత్వ వైభవ పారంపర్య కొనసాగింపనే ప్రధాన ఆశయం ఇందులో ఇమిడి ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. రాష్ట్ర సాంస్కృతిక, చారిత్రక విశిష్టతను ప్రపంచానికి పరిచయం చేయాలన్న గొప్ప లక్ష్యంకూడా ఇందులో ఉందన్నారు.అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పర్యాటక బ్రాండ్ బలోపేతంలో గానీ, సమగ్ర నూతన టూరిజం పాలసీ ప్రకటన, యువతకు విస్తృత ఉపాధి అవకాశాల సృష్టిలో గానీ ప్రభుత్వం ఇప్పటికే తొలి అడుగు వేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేని కూటమి ప్రభుత్వం పర్యాటకాభృద్ధికి సమగ్ర టూరిజం పాలసీ తీసుకొచ్చిందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వం ఆకర్షించిన పెట్టుబడుల్లో 28వేలకోట్లు టూరిజం శాఖ పరిధిలోనివేనని, వాటివల్ల 1,22,000లకు పైగా ఉద్యోగావకాశాలు రాష్ట్రయువతకు లభిస్తాయని ఆయన తెలిపారు.

## పర్యాటక రంగానికి ప్రభుత్వం నిధులు పెంచాలి

పర్యాటక రంగానికి ప్రభుత్వం నిధుల కేటాయింపు పెంచాలని, రూ.439 కోట్ల కేటాయింపులు సరిపోవని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. అలానే ప్రభుత్వ నిర్వహణలోని వివిధ ఉత్సవాలకు 186.27 కోట్లు కేటాయించాలని, ఈ నిధులుకూడా పెంచాలన్నారు.
కూటమిప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి ట్రేడ్ ఫెయిర్లు, వివిధ రకాల ఉత్సవాలు, ప్రభుత్వ పండుగలు, తిరునాళ్ల నిర్వహణ గతంలో ఎన్నడూ లేనివిధంగా వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో వీటి నిర్వహణకు నిధులు కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు.

## కొండవీడు వంటి చారిత్రక ప్రదేశం మరోటి లేదు,కొండవీడు అభివృద్ధికి కేంద్రం పూర్తిగా సహకరించని పక్షంలో రాష్ట్రప్రభుత్వమే ప్రత్యేక నిధులు కేటాయించాలి

2019 ఫిబ్రవరిలో అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలిసారి కొండవీడు ఉత్సవాలు ప్రారంభించారని, అప్పుడు కొండవీడు కోట ఘాట్ రోడ్డుకు అనుసంధానిస్తూ, చౌడవరం నుంచి టన్నెల్ నిర్మించి 5 కి.మీ రోడ్డువేస్తామని చెప్పారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. అదే సమయంలో కొండవీడును ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు ప్రకటించారన్నారు. సీఆర్డీఏ పరిధిలో కొండవీడును మించిన గొప్ప పర్యాటక, చారిత్రక ప్రదేశం మరోటి లేదన్న ప్రత్తిపాటి. ఆ ప్రాంత అభివృద్ధికి తాజా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కొండవీడు అభివృద్ధికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.110కోట్ల డీపీ ఆర్ ను కేంద్రానికి పంపినట్టు పర్యాటక శాఖ మంత్రి తెలియచేశారన్నారు. కేంద్రం పూర్తిగా సహకరిస్తే ఇబ్బందిలేదని, లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కొండవీడు అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ప్రత్తిపాటి కోరారు. చిలకలూరిపేటలో గతంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఆడిటోరియం నిర్మాణాన్ని ప్రారంభించారని, అది నేటికీ పూర్తికాలేదని ప్రత్తిపాటి చెప్పారు. కళలకు పుట్టిల్లు అయిన చిలకలూరిపేటలో నిర్మించాలనుకున్న ఆడిటోరియాన్ని ప్రభుత్వం టూరిజం శాఖ పరిధిలోకి చేర్చి తక్షణమే పూర్తయ్యేలా చూడాలని ప్రత్తిపాటి విజ్ఞప్తిచేశారు. కూటమిప్రభుత్వ సంక్షేమపథకాలతో పాటు, ప్రధానంగా స్త్రీశక్తి పథకం వల్ల ప్రభుత్వం నిర్వహించే ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తిరునాళ్లకు మహిళల తాకిడి బాగా పెరిగిందని ప్రత్తిపాటి చెప్పారు. ఈ నేపథ్యంలో పర్యాటక ప్రదేశాల్లో మహిళలకు ప్రత్యేక వసతులు, భద్రతాంశాలపై ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు.

# మాచర్ల మున్సిపాలిటీకి ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ హోద ఇవ్వండి

## ప్రభుత్వాన్ని కోరిన మున్సిపల్ కౌన్సిల్

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**
తగిన ఆదాయం ఉన్న నేపద్యంలో మాచర్ల మున్సిపాలిటీకి ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ హోద ఇవ్వాలని ఎపి ప్రభుత్వాన్ని మాచర్ల మున్సిపల్ పాలకవర్గం కోరింది. ఈ మేరకు బుధవారం ఉదయం చైర్మన్ మదార్‌సాహెబ్ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది. సమావేశంలో రూ 4 నుండి రూ 6 కోట్ల ఆదాయం దాటిన మున్సిపాలిటీలను ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీలుగా ప్రభుత్వం గుర్తించేందుకు అవకాశం ఉన్నట్లు వివరించారు. వరసగా గత 5 సంవత్సరాల నుండి మాచర్ల మున్సిపాలిటికి రూ 7.44 కోట్ల నుండి రూ8.30 కోట్లు ఆదాయం వస్తున్నట్లు వివరించారు. ఈ నేపద్యంలో మాచర్ల మున్సిపాలిటీని ఫస్ట్ గ్రేడ్ మున్సిపాలిటీ హోద ఇవ్వాలని బుధవారం జరిగిన కౌన్సిల్ తీర్మానించింది. 1983 నవంబర్ 19న మాచర్ల పంచాయితీ నుండి మున్సిపాలిటీ గ్రేడ్ 3గా అవతరించింది. 2001లో గ్రేడ్ 2 మున్సిపాలిటీగా పదోన్నతిని మాచర్ల పురపాలక సంఘం అందుకున్న విషయాన్ని కౌన్సిల్ సమావేశంలో అధికారులు వివరించారు. గత సమావేశంలో ఆమోదించిన మున్సిపల్ బడ్జెట్‌కు లోబడి సాధారణ పరిపాలనకు రూ 1.31కోట్లు, టౌన్ ప్లానింగ్ వారికి రూ 2.51కోట్లు, పబ్లిక్ వర్క్స్ విభాగానికి రూ 4.90కోట్లు, ప్రజారోగ్య విభాగానికి రూ 4.68కోట్లు, నీటి సరఫరా విభాగానికి రూ 1.45 కోట్లు, పార్క్‌ల అభివృద్ధికి రూ 15లక్షలు, వార్తా పత్రికలకు రూ 40వేలు వెరశి రూ 15.03కోట్లు వ్యయం చేసేందుకు అధికారులు కౌన్సిల్ నుండి పాలన పరమైన అనుమతులు తీసుకున్నారు. సమావేశంలో కౌన్సిలర్ ముదిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకోని అధికారులు మంచినీటి ఎద్దడి రాకుండా చూడాలని కోరారు. సమావేశంలో కమీషనర్ వేణుబాబు, మేనేజర్ ఎస్ బెయిలీబాబు, డిఇ రాఘవేంద్రరావు, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ గౌతమి తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పనులలో వేగం పెంచాలి - కలెక్టర్





**బాపట్ల బ్యూరో మార్చి 4 లక్ష్యం న్యూస్:**
జిల్లాలో జాతీయ రహదారి, రైల్వే ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని న్యూ వీసీ హాల్‌లో జరిగిన వారాంత ప్రాజెక్టుల సమీక్ష సమావేశంలో వివిధ అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. సీఎండీఎఫ్ నియోజకవర్గాల్లో చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు వివరాలు సమర్పించారు. ముఖ్యంగా నేషనల్ హైవే పరిధిలోని ఓడరేవుచిలకలూరిపేట రహదారి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట నిర్మాణంలో ఉన్న వంతెనలు, ఆర్ఓబీలు, మైనర్, మేజర్ జంక్షన్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కారంచేడుపర్చూరు టోల్ గేట్ వద్ద రెండు రోజుల్లో టోల్ వసూళ్లు ప్రారంభించనున్నట్లు సంబంధిత అధికారులు సమావేశంలో తెలిపారు. రహదారి పక్కన మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో కొనసాగుతున్న రైల్వే పనుల పురోగతినీ సమీక్షించి, నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో ఆర్అండ్‌బి డీఈ అరుణ, సీపీవో సాల్మన్ రాజు, కలెక్టర్ ఎవో మల్లికార్జున, భూ సేకరణ అధికారి శ్రీలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ వ్యవస్థని వాలంటీర్ వ్యవస్థతో నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం.

## శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.

- ఉత్సవ విగ్రహాలుగా గ్రామ సర్పంచ్ లు.
- గ్రామ సచివాలయం,వాలంటీర్, వ్యవస్థతో అణగారిన గ్రామ సర్పంచ్ వ్యవస్థ.
- గ్రామాల్లో సర్పంచ్ లకు గౌరవం,విలువ పెంచాలి.
- ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ ల అధికారాలు మొత్తం నిర్వీర్యం.
- గ్రామంలో సర్పంచ్ లు ఉన్నారో లేదో తెలుసుకునే పరిస్థితి లేదు.
- సర్పంచ్ వ్యవస్థను బలోపేతం కు చర్యలు తీసుకోమని మంత్రిని కోరిన మర్రి.



**చిలకలూరిపేట మార్చి 4 (లక్ష్యం న్యూస్)**
నేడు జరిగిన శాసన మండలి సమావేశాల్లో సర్పంచుల విధులు - సచివాలయ ఉద్యోగుల విధుల గురించి శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ గడచిన ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ ఉండేది. ఈ వాలంటరీ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థ ఈ రెండు వచ్చిన తర్వాత గ్రామపంచాయతీ లలో చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ అధికారాలు మొత్తం కూడా నిర్వీర్యం అయిపోయాయి. సర్పంచ్ అనేవారు ఒక ఉత్సవ విగ్రహంగా అయిపోయారు. ఆ గ్రామ సర్పంచ్ అసలు ఆ గ్రామంలో ఉన్నాడో లేదో కూడా తెలుసుకునే పరిస్థితి లేదు. ఈ సర్పంచ్, గ్రామపంచాయతీ వ్యవస్థ తీసుకొచ్చిన ఉద్దేశాన్ని మిత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. గ్రామాల్లో నాయకత్వాన్ని అభివృద్ధి చేయాలి అని గ్రామపంచాయతీ వ్యవస్థను లో రిజర్వేషన్లు పెట్టి ఆ గ్రామంలో ఉన్నటువంటి అన్ని వర్గాల్లో ఉన్నవారు సర్పంచ్ లుగా గెలిచి గ్రామ పరిపాలన చేసేటటువంటి అవకాశం కల్పించింది మన రాజ్యాంగం. అటువంటి రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి వ్యవస్థని గత ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థ ద్వారా నిర్వీర్యం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ ని కలిసి మాకు ఈ పని కావాలి అని అడిగేవాడు లేదు.వాలంటీర్లు అందరూ కూడా మండల పరిషత్ అధికారుల ఆధ్వర్యంలో ఉండేవాళ్ళు అక్కడ వాళ్ళు ఏమి చెబుతారో ఇక్కడ అదే చేయడం జరిగింది. సర్పంచ్ లను పూర్తిగా పక్కన పెట్టారు. పంచాయతీలకు వచ్చేటటువంటి నిధులు కూడా మరియు ఆర్థిక సంఘం నిధులు రాకుండా మొత్తం కూడా ప్రభుత్వమే వాడుకోవడం జరిగింది. సర్పంచు ఏమైనా లైట్లు వేయించినా, నీళ్లు పెట్టించినా, మంచినీరు ఇచ్చినా కూడా ఆ బిల్లులు కూడా రానటువంటి పరిస్థితి గతంలో మనం చూసాం.ఇప్పుడు కొంత మెరుగుపడిన మాట వాస్తవం. ఆర్థిక సంఘం నిధులు డైరెక్ట్ గా సర్పంచు లకు వస్తున్నాయి. ఇక్కడ ఈ సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత సర్పంచ్ విధులు ఏంటి, సచివాలయ వ్యవస్థ యొక్క అధికారుల విధులు ఏంటి వాళ్లకి వీళ్ళకి అనుసంధానం ఏర్పరచాలి. సర్పంచి యొక్క గౌరవాన్ని పెంచి, సర్పంచి కి గ్రామంలో విలువ పెంచాలి. సర్పంచ్ కి ఆ గ్రామంలో ఏమేం కావాలో, ఏ పని చేస్తే ఆ గ్రామ అభివృద్ధి చెందుతుందో, ఆ సర్పంచ్ ఆ ఊరి వారు కాబట్టి వారికి అవగాహన ఉంటుంది. ప్రజల యొక్క సమస్యలపై సర్పంచ్ కి, ఆ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకి తెలిసినంతగా మిగిలిన వారికి తెలిసే అవకాశం లేదు. ఆ గ్రామంలో పనిచేసే అధికారులు బయట నుండి వచ్చిన వారే కానీ ఆ గ్రామస్తులు కారు. కాబట్టి సర్పంచ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకో కోవాలని మంత్రిని కోరిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి పోలీసు బందోబస్తు



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**
గతంలో ఎప్పుడు లేని విధంగా బుధవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశానికి పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఒక ఎస్ఐ, మరో ఎఎస్ఐ, 3 పోలీసు సిబ్బంది కౌన్సిల్ సమావేశానికి బందోబస్తు నిమిత్తం హాజరై విజిటర్స్ స్థానంలో కూర్చోన్నారు. విజటర్స్ స్థానంలో పోలీసులు కూర్చోవటంపైన బందోబస్తు చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఎన్నికల సందర్భంలో పోలీసు బందోబస్తుకు వస్తే వారు కౌన్సిల్ హాల్‌కు వెళ్ళే మెట్ల మార్గం వద్ద కౌన్సిల్ సమావేశానికి వెళ్ళే వారిని పరిశీలన చేసి పంపుతారు. మరో టీమ్ కౌన్సిల్ హాల్ బయట బందోబస్తు నిర్వహిస్తారు. కాని బుధవారం బందోబస్తుకు వచ్చిన పోలీసులు ఎకంగా కౌన్సిల్ హాల్లో కూర్చోని వాచ్ చేయటంపై గుసగుసలు వినిపిస్తున్నాయి. అధికారులు, కౌన్సిలర్ల మధ్య ఎదైనా ఘాటైన చర్చ జరిగి గట్టిగా నిలదీసే స్థాయి వరకు వెళుతుందని పోలీసులు ఇరువర్గాలను అదుపు చేసేందుకు కౌన్సిల్ హాల్‌లో కూర్చోన్నారా అని చర్చ జరుగుతుంది. అయితే సమావేశంలో ఎలాంటి వాదనలు లేకుండా సజావుగా సమావేశం ముగియటంతో పోలీసులు కౌన్సిల్ సమావేశం ముగిసిందని ధృవీకరించుకోని మున్సిపల్ కార్యాలయం నుండి బయటకు వెళ్ళారు. పోలీసులను వివరణ కోరగా బందోబస్తు ఏర్పాటు నిమిత్తం మున్సిపల్ కార్యాలయం నుండి తమకు లెటర్ అందినట్లు తెలిపారు.

# దళితుల భూములను పరిరక్షిస్తాం

## మాచర్లలో భూముల పరిశీలన గావించిన ఎస్‌సి కమీషన్ సభ్యులు మేకల బిక్షం



**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**
రాష్ట్ర వ్యాప్తంగా అన్యక్రాంతమైన దళితుల భూములను పరిరక్షిస్తామని ఎపి ఎస్‌సి కమీషన్ సభ్యులు మేకల బిక్షం స్పష్టం చేశారు. బుధవారం మాచర్ల టౌన్‌కి చెందిన ఎస్‌సి మహిళ మాచర్ల మరియమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్‌కెబిఆర్ కాలేజీ సమీపంలోని సర్వే నంబర్ 1053-18/బి2 భూమిని స్థానిక అధికారులతో కలిసి పరిశీలన గావించారు. అనంతరం రెవిన్యూ కార్యాలయంలో రికార్డులను ఆయన పరిశీలన చేశారు. కెసిపి గెస్టు హౌస్‌లో దళితుల సమస్యలపై ఫిర్యాదులను అందుకున్నారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడుతూ మాచర్ల మరియమ్మ ఇతరుల భూమిని మాచర్ల ప్రభుత్వ కాలేజి భూమిగా చూపి నిషేదిత జాబితాలో నమోదు చేసినట్లు వారు కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ మేరకు సదరు భూములను స్థానిక అధికారులతో కలిసి పరిశీలన చేసినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్‌కుమార్, కమీషనర్ వేణుబాబు, అర్బన్ సిఐ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ప్రతిజ్ఞ



**(టంగుటూరు) కొండేపి మార్చి 4 లక్ష్యం న్యూస్:**
కొండేపి నియోజకవర్గ పరిధిలోని టంగుటూరు మండలం జయవరం గ్రామపంచాయతీ నందు ఏపీవో ఎస్. మాచర్ల ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో రాబోయే నెలలో వికసిత్ భారత్ గ్రామీణ్ రోజ్గార్, అజీవిక మిషన్ గ్రామీణ్ కు సంబంధించి ఉపాధి శ్రామికులతో పని ప్రదేశమునందు పథకం పై అవగాహన, వారి చేత ప్రతిజ్ఞ చేయించారు. దీనిలో భాగంగా ఈ కేవైసీ పై అవగాహన కల్పించి 2026-27 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా వచ్చిన మార్పులో భాగంగా 100 రోజుల పనిని 125 రోజులకు పెంచడం జరిగిందని తెలియజేసారు. అంతేకాకుండా క్రొత్త జాబ్ కార్డ్ తీసుకునేవారు తప్పనిసరిగా ఈ కేవైసీ ని ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా చేయించుకోవలెను లేనిచో మస్టర్ నందు మీ పేరు నమోదు కాదని తెలిపారు.

# బి. జె. పి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







**గుంటూరు సిటీ -మార్చ్ :4(లక్ష్యం న్యూస్ )**
భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్. శనక్కాయల రాధా మాధవి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు అనుమతి తో ఈరోజు 04.03.2026. ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 11.30 నిముషాల వరకు గుంటూరు రూరల్ మండలం అడవి తక్కెళ్ళపాడు టిడ్కో గృహ సముదాయము నందు మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది ఈ నెల8వ తారీకున అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఉచిత మహిళా ఆరోగ్య శిబిరాలునిర్వహించారు ఈ కార్యక్రమానికి విశేషమైన మహిళల స్పందన కనబడింది. అక్కడి మహిళలు మా కోసం ఇక్కడికి వచ్చి ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు ఎంతో సంతోషదాయకం అన్నారు.మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శనక్కాయల రాధా మాదవి వారి వైద్య బృందం అందరూ వచ్చి షుమారు వందమంది రోగులను పరీక్షించి వారి రుగ్మతలకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా ఉచితంగా మందుల్ని కూడా అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈకార్యక్రమంలో బీజేపీ మహిళామోర్చా ఉపాధ్యక్షురాలు అడ్వకేట్ స్వాతి పల్లెబోయిన, జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి పద్మజ, జిల్లా కార్యదర్శి పరిపాటి రాధికా, బీజేపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసరావు మాజీ ఉపాధ్యక్షులు ఆవుల రామ కోటేశ్వరరావు దాక్షిణ్యా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టీవీ రావు మండల అధ్యక్షులు కంచర్ల రాజేష్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# మూడు నెలల్లో మూడు దేశాలపై దాడులు..



న్యూయార్క్, మార్చి4లక్ష్యం న్యూస్
అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్.. 2026లో నెలకొకరనిని టార్గెట్ చేస్తున్నాడు. ఏడాది పాలన పూర్తి కావడంతో తనలోని యుద్ధ కాంక్షను బయటపెట్టిన ట్రంప్ అమెరికా ప్రయోజనాల కోసం యుద్ధం చేస్తున్నాడు. యుద్ధాలు ఆపుతానని గద్దెనెక్కిన నేత.. జరుగుతున్న యుద్ధాలు ఆపకుండా.. కొత్త యుద్ధాలు మొదలు పెట్టాడు. జనవరి నుంచి మార్చి 1 వరకు ముగ్గురిని టార్గెట్ చేశాడు. వెనిజుల్లా అధ్యక్షుడు నికోలస్ మదురోను ట్రంప్ ఈ ఏడాది జనవరిలో టార్గెట్ చేశాడు. వెనెజువెలాలోని ఆయిల్ నిల్వల కోసం ఆ దేశ అధినేతను సైలెంట్‌గా కిడ్నాప్ చేయించాడు. ఇక తమ దేశంలోకి డ్రగ్స్ అక్రమంగా సరఫరా చేస్తున్నాడని మెక్సికోకు చెందిన లార్డ్ ఎల్ మెంచోను ట్రాప్ చేసి ఫిబ్రవరిలో హతమార్చాడు. ప్రియురాలును ట్రాప్ చేసి మెంచోను హతమార్చారు. ఇక తాజాగా ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీని మట్టుబెట్టాడు. అణ్వాయుధాలు తయారు చేస్తున్నాడన్న సాకుతో ఇజ్రాయెల్‌తో కలిసి దాడులు చేశాడు. చివరకు హతమార్చాడు.ఈ టార్గెట్లు రాజకీయ, డ్రగ్స్, మతపరమైన తీవ్రవాదానికి చిహ్నాలు. అమెరికా ఇప్పుడు 'హిట్ లిస్ట్' రక్షణ, వాణిజ్య ఆధారాలు, మానవ హక్కుల ఉల్లంఘనలపై దృష్టి పెడుతోంది. ఈ వ్యూహం ద్వారా వాసింగ్టన్ తన ప్రభావాన్ని పునరుద్ధరిస్తూ, ప్రత్యర్థులకు హెచ్చరికలు జారుస్తోంది.ఇక ట్రంప్ తర్వాతి లక్ష్యం ఉత్తర కొరియా అని విశ్లేషకులు భావిస్తున్నారు. కిమ్ అణు కార్యకలాపాలు, మిస్సైల్ పరీక్షల కారణంగా దాడి చేసే అవకాశం ఉంది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం నేపథ్యంలో రష్యాపైనా దాడికి అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు. రష్యాపై సైబర్ దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక తర్వాతి లక్ష్యం చైనా. చైనా ? తైవాన్ ఉద్రిక్తతలు, దక్షిణ చైన సముద్రం వివాదాలు లక్ష్యంగా మారవచ్చు. మధ్యప్రాచ్యంలో హమాస్, హిజ్బుల్లా సంబంధాలు కొత్త టార్గెట్లకు దారి తీస్తాయి.అమెరికా దుందుడుకు చర్యలతో మిత్రరాజ్యాలకు ఇబ్బందులు లేకపోయినా.. ప్రత్యర్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి విమర్శలు, వాణిజ్య యుద్ధాలు పెరిగే ప్రమాదం ఉంది. అమెరికా ఈ మార్గంలో స్వయం రక్షణను సాకుగా చూపుతోంది.

# రంగంలోకి నాగబాబు...



హైదరాబాద్, మార్చి4లక్ష్యం న్యూస్
మెగా బ్రదర్ నాగబాబు త్వరలో మంత్రి కానున్నారు. ఇప్పటికే ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అందులో భాగంగా గత ఏడాది ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. అయితే ఆయన అనుకున్న స్థాయిలో వాయిస్ వినిపించడం లేదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఎదుర్కోలేకపోతున్నారని స్వయంగా పవన్ కళ్యాణ్ ప్రశ్నించేసరికి నాగబాబు అప్రమత్తమయ్యారు. అప్పటినుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయడం ప్రారంభించారు. వరుసగా వీడియోలు విడుదల చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గట్టిగానే నిలదీస్తున్నారు. తాజాగా ఓ వీడియో విడుదల చేశారు. కర్మ చుట్టూ ఆయన కామెంట్స్ కొనసాగాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కర్మ విడిచిపెట్టదు అని ఆయన తేల్చి చెప్పారు.ఇటీవల శాసనమండలిలో నెయ్యి కల్తీ వ్యవహారంపై చర్చ జరిగిన సంగతి తెలిసిందే. అయితే అర్ధాంతరంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళనతో మండలిలో చర్చ ముగిసింది. అందుకే తనకు ఏ అవకాశం రాలేదని.. మాట్లాడలేకపోయానని.. అందుకే ఈ ప్రత్యేక వీడియో విడుదల చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చారు నాగబాబు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పుల మీద తప్పులు చేసిందని.. నెయ్యి కల్తీ చేశారని.. టికెట్ల జారీలో కూడా అవినీతి జరిగిందని.. వీటన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని.. కర్మ ఎవరిని విడిచి పెట్టదు అని కొన్ని ఆధ్యాత్మిక మాటలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఓ రేంజ్ లో వేసుకున్నారు నాగబాబు. అయితే నాగబాబు వీడియో జనసైనికులకు బాగానే తాకింది. ఇకనుంచి టీటీడీ లడ్డు వ్యవహారంలో జనసేన సైతం విరుచుకు పడే పరిస్థితి కనిపిస్తోంది.మొన్న ఆ మధ్యన పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులను గట్టిగానే హెచ్చరించిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం అంటే ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు అని.. అందులో జనసేన సైతం ఉందన్న విషయాన్ని గ్రహించుకోవాలని హెచ్చరించిన సంగతి తెలిసిందే. సినిమా పరిశ్రమపై మాట్లాడేవారు సైతం లడ్డు వివాదంపై ఎందుకు మాట్లాడడం లేదని పవన్ ప్రశ్నించినట్లు ఆ మధ్యన కామెంట్స్ వినిపించాయి. పవన్ కళ్యాణ్ ఓ దశలో మెగా బ్రదర్ నాగబాబు పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. అప్పటినుంచి నాగబాబు వీడియోలు విడుదల చేస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. పవన్ కళ్యాణ్ ఆగ్రహం బాగానే పనిచేస్తుందన్న కామెంట్స్ ఇప్పుడు వినిపిస్తున్నాయి. మొత్తానికి అయితే మెగా బ్రదర్ నాగబాబు వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# ఫ్యామిలీ మ్యాన్ నుంచి పొలిటిషియన్...

చెన్నై, మార్చి4,లక్ష్యం న్యూస్
తమిళ స్టార్ హీరో, 'తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత దళపతి విజయ్ ప్రస్తుతం తన జీవితంలో అత్యంత క్లిష్టమైన దశను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు రాజకీయాల్లోకి అడుగుపెట్టి 2026 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా దూసుకుపోతుంటే, మరోవైపు 26 ఏళ్ల వైవాహిక బంధం ముగింపు దశకు చేరుకోవడం ఆయన వ్యక్తిగత, రాజకీయ ప్రతిష్టపై తీవ్ర చర్చకు దారితీసింది.ఫిబ్రవరి 27న విజయ్ భార్య సంగీత స్వర్ణలింగం చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేయడం కోలీవుడ్‌లో సంచలనం సృష్టించింది. 1999లో ప్రేమ వివాహం చేసుకున్న ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సంగీత తన పిటిషన్‌లో చేసిన ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. విజయ్ ఒక ప్రముఖ నటితో (త్రిష అని పుకార్లు వినిపిస్తున్నప్పటికీ పిటిషన్‌లో పేరు స్పష్టంగా లేదు) 2021 నుండి సంబంధం కలిగి ఉన్నారని సంగీత ఆరోపించారు. విజయ్ తనను సామాజికంగా, వృత్తిపరంగా దూరం పెట్టారని, ఆమె స్వేచ్ఛపై ఆర్థిక ఆంక్షలు విధించారని ఆమె ఆరోపించారు. సదరు నటి విజయ్‌తో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నా ఆయన ఖండించలేదని, ఇది తనను, పిల్లలను తీవ్ర అవమానానికి గురిచేసిందని ఆమె పేర్కొన్నారు.విజయ్ తన పార్టీ టీవీకేను స్థాపించి, సినిమాలకు స్వస్తి పలికి పూర్తిస్థాయి రాజకీయ నేతగా అవతరించాలని నిర్ణయించుకున్నారు. సరిగ్గా 2026 అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో ఈ విడాకుల వ్యవహారం బయటకు రావడం ఆయనకు రాజకీయంగా పెద్ద దెబ్బ. విజయ్ ఇప్పటివరకు ఒక 'ఫ్యామిలీ మ్యాన్'గా, బాధ్యతాయుతమైన వ్యక్తిగా తన ఇమేజ్‌ను కాపాడుకుంటూ వచ్చారు. విడాకుల పిటిషన్‌లో నైతికతకు సంబంధించిన ఆరోపణలు రావడంతో ప్రత్యర్థి పార్టీలకు ఇది ఒక ఆయుధంగా మారే అవకాశం ఉంది. రాజకీయాల్లో మహిళా ఓటర్ల మద్దతు చాలా ముఖ్యం. భార్యను నిర్లక్ష్యం చేశారనే ఆరోపణలు మహిళా ఓటర్లలో ఆయనపై ప్రతికూల అభిప్రాయాన్ని కలిగించవచ్చు.రాజకీయాలతో పాటు సినిమా పరంగా కూడా విజయ్ ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. ఆయన చివరి చిత్రంగా భావిస్తున్న 'జన నాయకన్' సెన్సార్ పరంగా ఆటంకాలను ఎదుర్కొంటోంది. రాజకీయ సందేశాలు ఉండటంతో సెన్సార్ బోర్డు అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. పొంగల్ కు విడుదల కావాల్సిన ఈ సినిమా ఇప్పటివరకూ రిలీజ్ కాలేదు. అటు వ్యక్తిగత జీవితం, ఇటు కెరీర్ రెండూ డైలమాలో పడ్డాయి.తమిళనాడు రాజకీయాల్లో వ్యక్తిగత జీవితంపై విమర్శలు రావడం కొత్తేమీ కాదు. గతంలో ఎంజీఆర్, జయలలిత, కరుణానిధి వంటి నేతలు కూడా ఇలాంటి వ్యక్తిగత విమర్శలను ఎదుర్కొన్నారు. అయితే విజయ్ ఇప్పుడు ఏ పరిస్థితుల్లో ఉన్నారనేది ముఖ్యం. విజయ్ అభిమానులు, యువత దీన్ని ఆయన వ్యక్తిగత విషయంగా చూస్తున్నారు. రాజకీయాల్లో ఆయన సిద్ధాంతాలకు, ఈ వివాదానికి సంబంధం లేదని వారు వాదిస్తున్నారు. ఈ వివాదంపై విజయ్ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఏప్రిల్ 20న కోర్టు విచారణకు హాజరుకావాల్సి ఉంది. ఈలోగా ఆయన ఈ సమస్యను ఎలా పరిష్కరించుకుంటారు లేదా ప్రజలకు ఎలా సంజాయిషీ ఇస్తారనే దానిపైనే ఆయన రాజకీయ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.విజయ్ తన జీవితంలో అత్యంత కఠినమైన 'అగ్నిపరీక్ష'ను ఎదుర్కొంటున్నారు. ఒకవైపు దశాబ్దాల వైవాహిక జీవితం విచ్ఛిన్నం కావడం, మరోవైపు రాజకీయాల్లో స్థిరపడాలనే లక్ష్యం.. ఈ రెండింటి మధ్య ఆయన ప్రయాణం ఆసక్తికరంగా మారింది. ఈ సంక్షోభం నుండి ఆయన ఎలా గట్టెక్కుతారో కాలమే నిర్ణయించాలి. రాజకీయాల్లో నెగ్గాలంటే కేవలం సినిమా పాపులారిటీ సరిపోదని, వ్యక్తిగత ప్రవర్తన కూడా క్లీన్‌గా ఉండాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆర్థిక పరిస్థితి... ఏంటీ

హైదరాబాద్, మార్చి 4, లక్ష్యం న్యూస్
తెలంగాణ రాష్ట్ర ఆర్థిక స్థితిపై కేంద్రానికి డౌట్ వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ఖజానా నిల్ అనడంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గట్టిగానే సవాళ్లు చేశారు. కేంద్రం నిధులు ఇస్తున్న రాష్ట్ర ఖజానా ఖాళీ అంటున్న రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక స్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాయడం సంచలనమైంది. దీంతో నిజంగానే తెలంగాణ రాష్ట్ర ఖజానా నిల్ అయ్యిందా? అయితే రాహుల్ గాంధీకి 1000 కోట్లు ఇస్తానన్న రేవంత్ రెడ్డి వాటిని ఎలా చెల్లిస్తారన్న కిషన్ రెడ్డి మాట ఇప్పుడు వైరల్ గా మారింది.రాష్ట్ర ఖజానా 'నిల్' అంటూ రాజకీయ వేదికలపై వినిపిస్తున్న మాటలు ఇప్పుడు కొత్త కామెడీ ట్రాక్‌లా మారాయి. ఎన్నికల సమయంలో ఖజానా "ఫుల్"గా కనిపిస్తుంది. హామీల జాబితా చూస్తే అది మినీ బడ్జెట్ కాదు, మేగా బడ్జెట్ అన్నట్టు ఉంటుంది. కానీ అధికారంలోకి వచ్చాక అదే ఖజానా ఒక్కసారిగా "ఖాళీ మట్టి కుండ"గా మారిపోతుంది. ఇది ఆర్థిక శాస్త్రంలోని కొత్త సిద్ధాంతమా? లేక రాజకీయ శాస్త్రంలోని పాత మంత్రామా?ఎన్నికల ముందు "ఆరు గ్యారెంటీలు ? 420 హామీలు" అంటూ ప్రజలకు కలల కట్టడాలు చూపిస్తారు. ఓట్లు పడిన తర్వాత మాత్రం "ఖజానాలో లంకెబిందెలు లేవు" అని చెబుతారు. అయితే ఇదే సమయంలో మరో సభలో "అవసరమైతే వెయ్యి కోట్లు ఇస్తాం" అనే ధైర్యవాక్యాలు వినిపిస్తే? ప్రజలు ఏది నమ్మాలి? ఖజానా ఖాళీనా? లేక డైలాగ్‌లే ఫుల్‌గా ఉన్నాయా?ఇది చూసి ప్రజలకు ఒక సందేహం రావడం సహజం.. ఖజానా 'నిల్' అయితే మాటల ఖజానా మాత్రం 'అన్‌లిమిటెడ్' ఎలా? రాజకీయాల్లో ఇది కొత్త గణితం కావచ్చు. 0 + 1000 = సభలో చప్పట్లు అన్న ఫార్ములా!ఇంకో ఆసక్తికర విషయం ఏమిటంటే? కేంద్రం నుంచి వచ్చిన నిధులు, రాష్ట్ర అప్పులు, బడ్జెట్ లెక్కలు.. ఇవన్నీ ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలంటే శ్వేతపత్రం అవసరం అంటున్నారు. కానీ రాజకీయాల్లో శ్వేతపత్రం అంటే వాస్తవాల పుస్తకం కాదు, వాదాల పుస్తకంగా మారిపోతుంది. ఒక పార్టీ విడుదల చేస్తే అది "నిజాల గ్రంథం"; మరో పార్టీకి అది "అబద్ధాల సంకలనం".ఇక అప్పుల కథ కూడా సినిమాలా ఉంది. ఎవరు అధికారంలో ఉన్నా అప్పులు మాత్రం హీరోల్లా సీన్‌లో ఉంటాయి. "మేము తీసుకున్న అప్పులు అభివృద్ధి కోసం" అంటారు. "వాళ్లు తీసుకున్న అప్పులు దుర్వినియోగం" అంటారు. చివరకు ప్రజలకు మాత్రం ఈఎంఐలే మిగులుతాయి.. పన్నుల రూపంలో.మొత్తానికి "రాష్ట్ర ఖజానా నిల్" అన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట కంటే "రాజకీయ నాటకం ఫుల్" అన్న మాట దగ్గరగా ఉందేమో అనిపిస్తోంది. ప్రజలు ఇప్పుడు ఒకే ప్రశ్న అడుగుతున్నారు. ఖజానా నిజంగానే ఖాళీనా? రేవంత్ రెడ్డి గారు? లేక రాజకీయ సంభాషణలే ఖాళీగా ఉన్నాయా?సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై ఓ శ్వేతపత్రం వస్తే బాగానే ఉంటుంది. ఎంతసేపు కేసీఆర్ ఖజానా ఖాళీ చేశాడనే బదులు.. మీరు అధికారంలోకి వచ్చాక ఏం చేశారన్నదే జనాలు చూస్తారు. అందుకే కేసీఆర్ ను కాదని మీకు ఓటు వేశారు. ఎందుకంటే సంఖ్యలు మాట్లాడితే వాదాలు తగ్గుతాయి. లెక్కలు బయటపెడితే నిజం బయటపడుతుంది. అప్పటివరకు మాత్రం సభల స్టేజీలపై ఖజానా 'నిల్' చప్పట్లు 'ఫుల్' అనే ట్రెండ్ కొనసాగుతుందేమో!

# గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణ వాసులు..

హైదరాబాద్, మార్చి 4, లక్ష్యం న్యూస్
ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడులు.. వీటికి ప్రతీకారంగా గల్ఫ్ దేశాలపై ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో మిడిల్ ఈస్ట్‌లో తీవ్ర యుద్ధ వాతావరణం నెలకొంది. సుప్రీం లీడర్ ఖమేనీని హతమార్చిన తర్వాత ఇజ్రాయెల్, అమెరికా బెదిరింపులకు ఇరాన్ ఏమాత్రం లొంగడం లేదు. దీంతో పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే గల్ఫ్ దేశాల్లో ఉన్న తమ వారు ఎలా ఉన్నారోనని రాష్ట్రంలోని వారి కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.తెలంగాణ నుంచి లక్షలాది మంది జనం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి పనిచేస్తున్నారు. ఇక్కడ చేయడానికి పనుల్లేక, చేసిన పనులకు సరైన డబ్బులు రాకపోవడంతో.. విదేశాలకు వెళ్లి కష్టపడితే ఎక్కువ డబ్బులు వస్తాయనే ఆశతో చాలా మంది వెళ్తున్నారు. అక్కడికి వెళ్లిన వారు బాగా సంపాదిస్తుండటంతో ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులు, తెలిసిన వాళ్లు కూడా ఆయా దేశాలకు వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇరాన్, ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, యూఏఈ, బహ్రెయిన్, ఒమన్, ఖతార్, కువైట్ వంటి దేశాల్లో భారీ సంఖ్యలో భారత్ నుంచి వెళ్లిన వాళ్లు ఉన్నారు. అందులో ఒక్క తెలంగాణ నుంచే దాదాపు 15 లక్షల మంది ప్రజలు ఈ గల్ఫ్ దేశాల్లో రకరకాల పనులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంతో అక్కడ ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితి ఏంటి అనేది ప్రశ్నార్థకంగా మారింది.అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై యుద్ధం ప్రకటించగా.. ఈ దాడులు మొత్తం గల్ఫ్ దేశాలకు అంటున్నాయి. దీంతో ఆయా దేశాల్లో ఉన్న తెలుగువారి భద్రతపై తెలుగు రాష్ట్రాల్లోని కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇక తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాల్లో 15 లక్షల మంది తెలంగాణవాసులు ఉండగా.. అందులో 9 లక్షల మంది ఉత్తర తెలంగాణకు చెందినవారే ఉండడం గమనార్హం. ఇక సౌదీ అరేబియా, దుబాయ్, షార్జా, అబుదాబీ, ఒమన్, ఖతార్, బహ్రెయిన్, కువైట్ దేశాల్లో మొత్తంగా 90 లక్షల మంది భారతీయులు ఉండగా.. అందులో 15 లక్షల మంది తెలంగాణ, మరో 15 లక్షల మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఉన్నారని ప్రభుత్వం అంచనా వేస్తోంది.ఇక ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి 2.5 లక్షల మంది.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మరో 2 లక్షల మంది.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 1.5 లక్షల మంది గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి జీవిస్తున్నారు. ఇక సిద్దిపేట జిల్లాకు చెందిన 15 వేల మంది పలు రకాల పనులు చేస్తున్నారు. ఒక్క ఇజ్రాయెల్‌లోనే నిజామాబాద్ జిల్లా నుంచి 700 మంది పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారు యూఏఈ, ఒమన్ వంటి దేశాల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు.ఇజ్రాయెల్, అమెరికా దేశాలపై కోపంతో.. గల్ఫ్ దేశాలపై ఇరాన్ సైన్యం క్షిపణి, డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. దీంతో ప్రస్తుతం గల్ఫ్ దేశాల్లోని చాలా కంపెనీల్లో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ క్రమంలోనే గత రెండు రోజులుగా వలస కార్మికులు మొత్తం బంకర్లలోనే తలదాచుకుంటున్నారు. నిత్యం సాయంత్రం 4 గంటల నుంచి ఉదయం వరకు బాంబుల శబ్దాలు దద్దరిల్లిపోతున్నాయని.. బంకర్లలో దాక్కొని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నట్లు అక్కడి ఉన్నవారు తమ కుటుంబ సభ్యులకు చెబుతున్నారు. వారు అక్కడ క్షేమంగానే ఉన్నట్లు చెప్పినా.. ఇక్కడ ఉన్న వారు మాత్రం భయం గుప్పిట్లోనే జీవిస్తున్నారు.మరోవైపు.. ఇప్పటికే గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని వారికి సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇక మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు వలస కార్మికుల కుటుంబ సభ్యులు, బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెబుతున్నారు. ప్రభుత్వం తరఫున చేయాల్సిన సాయాన్ని చేస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ దేశాల్లో ఉన్నవారిని రక్షించేందుకు అన్ని చర్యలు చేపడతామని కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా వెల్లడించారు.మరోవైపు.. గల్ఫ్ కార్మికుల సమాచారం తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎమర్జెన్సీ టోల్‌ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. అబుదాబీ (యూఏఈ) టోల్‌ఫ్రీ నంబర్ 800-46342.. వాట్సాప్ +971543 090571.. కువైట్ +96565 501946.. బహ్రెయిన్ 00973-39418071.. మస్కట్ (ఒమన్) 800 71 234.. జోర్డాన్ 00962 770422 276.. బాగ్దాద్ (ఇరాక్) +964 771 651 1185.. టెహ్రాన్ (ఇరాన్) +9891 281 09115.. సౌదీ అరేబియా 00 966 114 884 697.. దోహా (ఖతార్) 00974 5564 7502.. పాలస్తీనా +970 592916418 నంబర్లకు సంప్రదించి తమ వారి క్షేమ సమాచారం తెలుసుకోవచ్చని సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య.. గల్ఫ్ కార్మికుల కోసం కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. కార్మికులు 87126 59700, 87126 59821 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటుపశ్చిమాసియాలో ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ ప్రభుత్వం కంట్రోల్ రూంను ఏర్పాటు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో తెలంగాణ ప్రజల భద్రత కోసం దీన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. విదేశాంగ శాఖతో పాటు ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో తెలంగాణ భవన్ అధికారులు ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నారు. విదేశాల్లోని తెలంగాణవారికి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, ఎమర్జెన్సీ ఎదురైతే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని తెలిపారు. 24 గంటల పాటు 9871999044, 58322143, 991014749, 9643723157 నంబర్లను అందుబాటులో ఉంచారు.

# తమ్మినేని అభిశంసన... రాజకీయ పార్టీలో చర్చలు

హైదరాబాద్, మార్చి 4, లక్ష్యం న్యూస్
సీపీఎం సీనియర్ నాయకుడు, తెలంగాణ మాజీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను పార్టీ కేంద్ర కమిటీ అభిశంసించడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. జీవితాంతం కమ్యూనిస్టు సిద్ధాంతాల కోసం పోరాడిన ఒక కీలక నేతపై ఇటువంటి క్రమశిక్షణ చర్య తీసుకోవడం వెనుక అనేక బలమైన కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది.కమ్యూనిస్టు పార్టీ రాజ్యాంగం ప్రకారం అభిశంసన అనేది ఒక తీవ్రమైన క్రమశిక్షణ చర్య. పార్టీ నిబంధనలను ఉల్లంఘించినా లేదా పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే పనులు చేసినా ఈ చర్య తీసుకుంటారు. ఇది బహిష్కరణ లేదా సస్పెన్షన్ కంటే తక్కువ స్థాయిదైనప్పటికీ, ఒక నాయకుడి రాజకీయ జీవితంలో ఇది ఒక మచ్చగా పరిగణిస్తారు. తప్పును అధికారికంగా ఎత్తిచూపుతూ, భవిష్యత్తులో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించడమే దీని ఉద్దేశం.తమ్మినేని వీరభద్రంపై కేంద్ర కమిటీ ప్రధానంగా రాజకీయ వ్యూహకర్తగా విఫలమయ్యారనే ఆరోపణలు చేసింది. రాష్ట్ర కార్యదర్శిగా ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు పార్టీ అస్తిత్వానికే ముప్పు తెచ్చాయని హైకమాండ్ భావించింది. ముఖ్యంగా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ప్రయోగం ఘోరంగా విఫలమవ్వడం, దాని వల్ల పార్టీకి రావాల్సిన ఓట్లు కూడా చీలిపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కొత్త రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక సమయంలో తమ్మినేని తన వర్గానికి అనుకూలంగా లాబీయింగ్‌కు పాల్పడ్డారని, తెరవెనుక మంత్రాంగాలు నడిపారని పార్టీ గుర్తించింది. ఇది సీపీఎం పద్ధతులకు విరుద్ధమని కేంద్ర కమిటీ స్పష్టం చేసింది. తనపై వచ్చిన ఆరోపణలకు తమ్మినేని ఇచ్చిన వివరణలో ఎక్కడా ఆత్మవిమర్శ కనిపించలేదని, చేసిన తప్పులను సమర్థించుకోవడానికే ప్రయత్నించారని పార్టీ అధిష్ఠానం అసంతృప్తి వ్యక్తం చేసింది.తమ్మినేని నాయకుడిగా ఉన్నప్పుడు తీవ్రమైన నిర్మాణ అనైక్యత చోటు చోటు చేసుకుందని.. ముఠా తత్వం ఏర్పడిందని.. ప్రమాణాల ఉల్లంఘన కొనసాగుతోందని.. అస్తిత్వవాద రాజకీయాల ప్రభావం నడుస్తుందని.. తప్పుడు రాజకీయ దృక్పథం.. ఫెడరల్ ధోరణులు.. పార్టీ విలువలు తగ్గిపోవడం ఇటువంటివి చోటు చేసుకుంటున్నట్టు అభిశంసన లేఖ లో కేంద్ర కమిటీ ప్రస్తావించినట్టు తెలుస్తోంది..కేంద్ర కమిటీకి తమ్మినేని వీరభద్రం.. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఉన్న స్కైలాబ్ బాబు.. ప్రసాద్ ఇచ్చిన వివరణలు సరిగా లేవని పార్టీ కేంద్ర నాయకత్వం ఇప్పటికే పేర్కొంది. అందులో కనీసమైన ఆత్మ విమర్శ కూడా లేదని స్పష్టం చేసింది. కేంద్ర కమిటీ నిర్మాణానికి తగిన విధంగా ప్రవర్తించడంలో విఫలమైన తమ్మినేని వీరభద్రం.. స్కైలాబ్ బాబు.. ప్రసాద్ పై కేంద్ర కమిటీ చర్యలు తీసుకుందని.. వారి ముగ్గురిని కూడా అభిశంసించిందని సమాచారం.తమ్మినేని వీరభద్రాన్ని కేవలం రాష్ట్ర సెక్రటేరియట్.. కమిటీ సమావేశాలలో పరిశీలకుడిగా మాత్రమే నడుచుకోవాలని.. రాష్ట్ర సెక్రటేరియట్ నాయకత్వంలో పనిచేయాలని కేంద్ర కమిటీ సూచించినట్టు సమాచారం. ముగ్గురు కీలక నాయకులు తప్పులు చేసిన నేపథ్యంలో.. ఈ చర్యలు వారి నడవడికలో మార్పును తీసుకొస్తాయని ఆశిస్తున్నట్టు కేంద్ర కమిటీ ప్రకటించింది.తమ్మినేని వీరభద్రం అభి శంసనకు గురైన నేపథ్యంలో.. సరిగ్గా 18 సంవత్సరాల క్రితం విడుదలైన ఓ పుస్తకాన్ని కొంతమంది గుర్తు చేస్తున్నారు. నాడు సిపిఎం పార్టీలో ఉన్న కొంతమంది వ్యక్తులు నిప్పుకు చెదలు అనే పేరుతో ఒక పుస్తకాన్ని విడుదల చేశారు. ఆ పుస్తకం ముందు పేజీ మీద సిపిఐ (ఎం) పేరుతో 60 పేజీల అసలు వ్యవహారాలను తెరపైకి తీసుకొచ్చారు. అప్పట్లో ఈ పుస్తకం సంచలనం కలిగించింది. చాలామంది నాయకుల త్యాగాలతో ఏర్పడిన పార్టీ.. ఇప్పుడు స్వార్థపరుల చేతుల్లోకి వెళ్లిందని.. మొత్తం బలిపీఠం ఎక్కిందని అందులో వాస్తవిక వాదులు పేర్కొన్నారు.ఆ పుస్తకాన్ని అప్పటి సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు వనం నరసింహా రావు.. వై వినయ్ కుమార్.. రాయల వెంకటేశ్వర్లు.. కిలారు సీతారాములు.. ఎర్రబోయిన సీతారాములు.. నల్లపునేని అప్పారావు.. జొన్నలగడ్డ రవికుమార్.. ఇలవల పుల్లారెడ్డి.. ఎడవల్లి రాంరెడ్డి రచించారు. ఆ పుస్తకం వెలుగులోకి వచ్చిన తర్వాత రూపకర్తలందరూ బహిష్కరణకు గురయ్యారు. అయితే ఈ పుస్తకం వెనుక టీఎన్ ప్రసాద్, ధనాల కొండయ్య వంటి వ్యక్తులు కూడా ఉన్నట్టు ప్రచారంలో ఉంది. ఈ నాయకుల్లో టీఎన్ ప్రసాద్.. ఇంకా కొంతమంది వేరువేరు కారణాల వల్ల చనిపోయారు. మిగతా వారంతా వేరువేరు పార్టీలలో కొనసాగుతున్నారు.నాడు విడుదల చేసిన నిప్పుకు చెదలు పుస్తకంలో బోడెపూడి వెంకటేశ్వరరావు, బాజీ హనుమంతు, ఎడవల్లి పద్మారెడ్డి, గట్లూరి కిషన్ రావు, బండారు చంద్రరావు, ఏలూరు లక్ష్మీనారాయణ, బోజడ్ల వెంకటనారాయణ, రావెళ్ళ సత్యనారాయణ, టీవీఆర్ చంద్ర, మంచి కంటి రామ్ కిషన్ రావు, శేషగిరిరావు, బోడెపూడి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనారాయణ వంటి వ్యక్తులను ప్రముఖంగా ప్రస్తావించారు. వారు చేసిన త్యాగాల వల్ల పార్టీ ఏ స్థాయికి ఎదిగిందో గుర్తు చేశారు. తమ్మినేని నాయకుడిగా మారిన తర్వాత.. పార్టీ దిగజారిన తీరు.. ముదిగొండ కాల్పులు.. పాలేరు డివిజన్లో కుటుంబ సభ్యుల పెత్తనం వంటి వాటిని ఆ పుస్తకంలో ప్రముఖంగా ప్రస్తావించారు.ఈ పుస్తకం తోనే ఆ నాయకులు ఆగిపోలేదు. నాడు ఉమ్మడి రాష్ట్రానికి కార్యదర్శిగా ఉన్న బీవీ రాఘవులకు.. జాతీయ కార్యదర్శి ప్రకాష్ కారత్ వంటి వారికి లేఖలు కూడా రాశారు. ఆ పుస్తకాలలో ఉన్న ప్రముఖమైన విషయాలను కూడా వారి దృష్టికి తీసుకెళ్లారు. ఇంత చేసినప్పటికీ బివి రాఘవులు లాంటి నాయకుడు తమ్మినేని వీరభద్రాన్ని బంగారం అని ప్రస్తావించారు. అయితే ఇన్నాళ్లకు పార్టీ కేంద్ర కమిటీ తమ్మినేని వీరభద్రాన్ని.. ఇంకా ఇద్దరు ముఖ్య నాయకులను అభి శంసించడం నిజంగా ఆశ్చర్యకరం.తమ్మినేని రాజకీయ జీవితంలో ఇంకా కొన్ని కోణాలను ఇక్కడ కేంద్ర కమిటీ పక్కనపెట్టినట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా తమ్మినేని పార్టీకి చేసిన సేవలను.. పురోగతికి శ్రమించిన తీరును కేంద్ర కమిటీ పట్టించుకోవడం తెలుస్తోంది. గోదావరి జలాలను పాలేరుకు అనుసంధానించాలని తమ్మినేని వీరభద్రం 20 సంవత్సరాల క్రితమే దుమ్ముగూడెం నుంచి పాలేరు నియోజకవర్గం వరకు 100 రోజులపాటు పాదయాత్ర చేశారు. దాదాపు 2792 కిలోమీటర్ల మేర నడిచారు.ఆ పాదయాత్ర గురించి ఇప్పటికి ఖమ్మం రాజకీయాలలో చర్చ నడుస్తూనే ఉంటుంది. తమ్మినేని కృష్ణయ్య హత్యకు గురికావడం.. ఈ వ్యవహారంలో తమ్మినేని వీరభద్రం సోదరుడు కోటేశ్వరరావు.. ఇంకా కొంతమంది వ్యక్తులు అభియోగాలు ఎదుర్కొంటూ ఉండడం వంటి కారణాలు కేంద్ర కమిటీ దృష్టికి వెళ్లి ఉండవచ్చని.. అందువల్లే ఈ తరహాలో అభిశంషన ఇచ్చి ఉండవచ్చని వాదనలు కూడా వినిపిస్తున్నాయి.ఎన్నో రకాల పరిణామాలు ఎదుర్కొని.. రాజకీయ జీవితాన్ని రకరకాలుగా మార్చుకొని.. 72 సంవత్సరాల వయసులో అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న తమ్మినేని వీరభద్రం.. ఇప్పుడు కేంద్ర కమిటీ నుంచి అభిశంసన ఎదుర్కోవడం సంచలనం కలిగిస్తోంది. అభిశంసన అనేది కమ్యూనిస్టు పార్టీలో తీవ్రమైన హెచ్చరిక అయినప్పటికీ.. తమ్మినేని వీరభద్రం లేకుండా తెలంగాణలో పార్టీ నడుస్తుందా? పార్టీ ముందుకు వెళ్తుందా? ఈ ప్రశ్నలకు ఇప్పుడు సమాధానాలు లభించాల్సి ఉంది

# రంగంలోకి దిగిన ఏకసభ్య కమిషన్

తిరుమల, మార్చి 4, లక్ష్యం న్యూస్

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ వ్యవహారంపై మరింత లోతైన విచారణ కోసం, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడటం కోసం విశ్రాంత ఐఏఎస్ అధికారి దినేష్ కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఇప్పుడు తన విచారణను వేగవంతం చేసింది.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి సరఫరా అయిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందన్న నివేదిక బయటకు రావడంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఈ అంశంపై ఇప్పటికే సిట్, సీబీఐ విచారణలు చేశాయి. వాటిని ఆధారంగా చేసుకుని గత ప్రభుత్వ హయాంలో నెయ్యి సేకరణ విధానాలు, టెండర్ల ప్రక్రియ, నాణ్యత పరీక్షల్లో జరిగిన లోపాలను వెలికితీయడానికి ప్రభుత్వం దినేష్ కుమార్ కమిషన్‌ను నియమించింది.దినేష్ కుమార్ కమిషన్ కేవలం కల్తీ జరిగిందా లేదా అని తేల్చడానికే పరిమితం కాకుండా, వ్యవస్థాగత మార్పులపై దృష్టి సారించనుంది. తక్కువ ధరకే నెయ్యి సరఫరా చేసేందుకు కంపెనీలు ఎలా ముందుకు వచ్చాయి? నిబంధనల ఉల్లంఘన జరిగిందా? అన్నది పరిశీలిస్తుంది.టీటీడీ ల్యాబ్‌లలో పరీక్షలు ఎందుకు విఫలమయ్యాయి? సరఫరాదారులు పంపిన నమూనాలను నిశితంగా ఎందుకు పరిశీలించలేదు? లాంటి అనేక అంశాలను సమీక్షిస్తుంది. గత బోర్డు నిర్ణయాల్లో రాజకీయ ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో కూడా.. భవిష్యత్తులో నెయ్యి సేకరణ ఎలా ఉండాలి? స్వచ్ఛమైన ఆవు నెయ్యిని సేకరించేందుకు అత్యుత్తమ మార్గాలేవి? అనే అంశాలపై నివేదిక ఇవ్వనుంది.కమిషన్ ఇప్పటికే తన కార్యకలాపాలను ప్రారంభించింది. తిరుమల చేరుకున్న దినేష్ కుమార్, నెయ్యి ట్యాంకర్ల రికార్డులు, మార్కెటింగ్ విభాగం ఫైళ్లను కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. గత ఐదేళ్లలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్ల వివరాలు, వారి అర్హతలు, అప్పట్లో టీటీడీ అధికారులు తీసుకున్న నిర్ణయాలపై ఆరా తీస్తున్నారు. ముఖ్యంగా, రివర్స్ టెండరింగ్ పేరుతో నాణ్యతను పక్కన పెట్టి ధరకే ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే ఈ సమస్య తలెత్తిందా అన్నది కమిషన్ ప్రధానంగా విశ్లేషిస్తోంది. ఈ కమిషన్ ఏర్పాటుపై ప్రతిపక్షాల నుండి కొన్ని విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పటికే సిట్ విచారణ జరుగుతుండగా, మళ్లీ ఐఏఎస్ కమిషన్ అవసరమా అన్నది వారి ప్రశ్న. అయితే, సిట్ అనేది క్రిమినల్ కోణంలో ఎవరు నేరం చేశారనేది విచారిస్తుంది, కానీ దినేష్ కుమార్ కమిషన్ పరిపాలనాపరమైన లోపాలను సరిదిద్దడానికి ఉద్దేశించినదని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.దినేష్ కుమార్ కమిషన్ ఇచ్చే నివేదిక టీటీడీ చరిత్రలో అత్యంత కీలకం కానుంది. ఈ కేసు నిందితులను శిక్షించడమే కాకుండా, రాబోయే రోజుల్లో తిరుమలకు నెయ్యి సరఫరా చేసే కంపెనీలకు కఠినమైన నిబంధనలు, అత్యాధునిక ల్యాబ్ పరీక్షలు, పారదర్శకమైన సేకరణ విధానాలను ఈ కమిషన్ సూచించనుంది. ఈ విచారణ ద్వారా వాస్తవాలు బయటకు వచ్చి, శ్రీవారి ప్రసాదానికి మళ్లీ పూర్వ వైభవం లభిస్తుందని భక్తులు ఆశిస్తున్నారు

# అప్పలరాజుకు దూరమౌతున్న కేడర్

శ్రీకాకుళం, మార్చి 4, లక్ష్యం న్యూస్

మాజీమంత్రి సీదిరి అప్పలరాజుకు.. ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ అని పేరు. 2019లో పలాస నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచినా.. జగన్ కేబినెట్‌లో కీలక శాఖ దక్కించుకున్నారు. అప్పట్లో మంత్రివర్గ పునర్ వ్యవస్థీకరణలోనూ పదవి నిలబెట్టుకున్నారు. జగన్‌కి నమ్మినబంటులా ఉంటూ వస్తున్న ఆయన.. అధినేతపై ఎవరు విమర్శలు చేసినా.. వెంటనే కౌంటర్ ఎటాక్ చేస్తుంటారు. అలాంటి నాయకుడిపై ఇప్పుడు సొంత పార్టీలోనే ఇబ్బందులు ఎదురవతున్నాయా అనే ప్రచారం జరుగుతోంది. పార్టీలో లుకలుకలతో ఆయన సర్దుబాటు కావడం లేదట. అసమ్మతి నేతలు ఆయనకు మరింత తలపోటుగా మారారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన నేతలను.. సీదిరి పక్కన పెట్టారనే చర్చ ఎప్పటి నుంచో వినిపిస్తోంది. ఓ కోటరీని నమ్ముకొని.. దాని మధ్యలోనే ఉండిపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయ్. దువ్వాడ శ్రీకాంత్‌తో పాటు.. దువ్వాడ హేంబాబు చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు లాంటి సీనియర్ నేతలు.. వైసీపీని విడిచి వెళ్లిపోయింది కూడా సీదిరి తీరు నచ్చకే అనే చర్చ కూడా జరుగుతోంది. ఐతే ఈ ప్రభావం గత ఎన్నికల్లోనూ కనిపించింది. గత ఎన్నికల్లో గౌతు శిరీష చేతుల్లో భారీ పరాభవాన్ని మూటగట్టుకున్నారు సీదిరి. ఐతే ఓటమి తర్వాత కూడా ఆయనలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని.. పలాస నేతల్లో చర్చ జరుగుతోంది.రాష్ట్ర రాజకీయాలపై ఎప్పటికప్పుడు స్పందించే సీదిరి.. నియోజకవర్గంలో మాత్రం పార్టీని పట్టించుకోవడం లేదని.. తన చుట్టూ ఉన్న వారితోనే పార్టీని నడపాలని చూస్తున్నారని ఫ్యాన్ పార్టీ నేతల్లో ఆగ్రహం కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీలో కీలకంగా ఉన్న ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ బల్లగిరిబాబు, మరో సీనియర్ నేత దువ్వాడ శ్రీధర్ కూడా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఇలా సీదిరి తీరు నచ్చక.. నేతలంతా ఒక్కొక్కరిగా దూరం అవుతున్నారనే గుసగుసలు పలాసలో జోరుగా వినిపిస్తున్నాయ్. పార్టీ కోసం కష్టపడే వారిని.. సీదిరి అప్పలరాజు కనీసం పట్టించుకోవడం లేదంటూ.. వైసీపీ కార్యకర్తలు బహిరంగంగానే విమర్శలు గుప్పించే పరిస్థితులు కనిపిస్తున్నాయనే టాక్ నడుస్తోంది.వైసీపీలో కీలక నేతగా ఉన్న దువ్వాడ శ్రీధర్.. సీదిరికి వ్యతిరేకంగా ఓ గ్రూప్ క్రియేట్ చేస్తున్నారు. పలాస ఉద్యమాన్ని ఎత్తుకున్నారు. పలాసను జిల్లా చేయాలంటూ జేఏసీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇవన్నీ.. మాజీమంత్రి సీదిరి అప్పలరాజుకు తలపోటుగా మారాయనే చర్చ జరుగుతోంది. అటు పార్టీ అసలే కష్ట కాలంలో ఉంది. ఇలాంటి సమయంలో నేతలంతా ఒక్కొక్కరుగా దూరం అవుతుండడంతో.. కేడర్ కూడా డీలా పడిపోతోందట. సీదిరి దూకుడు రాజకీయాలతో.. అసలుకే మోసం వస్తుందని.. కార్యకర్తలు వాళ్లలో వాళ్లు చర్చించుకున్నారని తెలుస్తోంది. పార్టీలో గ్రూప్‌ల గోల ఎక్కువ అయితే.. ఎన్నికల నాటికి మరింత ఇబ్బంది అవుతుందని.. అందరిని కలుపుకొని వెళ్లినప్పుడే రాజకీయంగా గౌతు కుటుంబాన్ని ఢీకొట్టే అవకాశం ఉంటుందని.. ఫ్యాన్ పార్టీలో మరికొందరు నేతలు సూచిస్తున్నారు.

# ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

విజయవాడ, మార్చి 4, లక్ష్యం న్యూస్

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య మరోసారి రగడ మొదలయింది. దేవుడి ముందే చిల్లర తగవు పడటం మరింతగా ఇద్దరూ రాజకీయంగా దూరమయినట్లేనని చెబుతున్నారు. స్వామి వారికి సమర్పించే పట్టువస్త్రాలను అవమానించే విధంగా ప్రవర్తించారని ఇరు వర్గాలు ఆరోపించుకుంటున్నాయి. తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి.. ఎంపీ కేశినేని చిన్ని మధ్య వివాదం రేగింది. గంపలగూడెంలోని నెమలి వేణుగోపాలస్వామి కళ్యాణం సందర్భంగా పట్టువస్త్రాలు ఎవరు సమర్పించాలనే విషయంలో వివాదం తలెత్తింది. ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం.. తోపులాటజరగడంతో పోలీసులు సర్ది చెప్పి పంపాల్సి వచ్చింది.ఎంపీ కేశినేని చిన్ని పట్టువస్త్రాలు సమర్పించడానికి ప్రయత్నించగా అతని తలపై ఉన్న వస్త్రాలను కొలికపూడి శ్రీనివాసరావు లాక్కున్నారు. ఇద్దరి వ్యవహారంపై అర్చకులు సహా భక్తుల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇరువురు నేతలు గౌరవమైన పదవులలో ఉండి ఆలయంలో ఇవేం చిల్లర వేషాలు అంటూ భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వామి వారికి ఎవరో ఒకరు పట్టు వస్త్రాలు సమర్పించాలి కానీ, అక్కడ కూడా ఆధిపత్యం, రాజకీయాలు చేస్తే ఎలా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి చిల్లర తగాదాలతో ఇద్దరూ ప్రజల్లో పలుచన అవుతున్నారన్న భావన వ్యక్తమవుతుంది. ఇరువురు ఒకేసారి ఆలయంలోకి రావడంతో ఈ పరిస్థితి తలెత్తింది. రెండు వర్గాలకు చెందిన నేతలు తోపులాటలు ఆలయంలో చోటు చేసుకోవడం దురదృష్టకరమని అంటున్నారు. రాజకీయ నాయకులటీడీపీ అధిష్టానానికి తలనొప్పిగా ఇద్దరి వ్యవహారం మారింది. గతంలో అనేక సార్లు వీరిద్దరి మధ్య వివాదానికి చెక్ పెట్టాలని ప్రయత్నం చేసినా ఫలితం కనిపించడం లేదు. చంద్రబాబు హెచ్చరించినా ఫలితం లేదు. చంద్రబాబు మాత్రం సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు. పార్టీ క్రమశిక్షణ కమిటీ కూడా వీరిద్దరి విషయంలో ఏమీ చేయలేక పోతుందని సొంత పార్టీ నుంచి కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఇటీవల ఇరువురు నేతలు సోషల్ మీడియా వేదికగా రచ్చ చేసుకోవడంతో పార్టీ పరువు బజారున పడింది. ఇప్పుడు ఏకంగా ఆలయంలోనే ఘర్షణకు దిగడంతో ఇక తిరువూరు యుద్ధంలో ఏదో నిర్ణయం తీసుకోకపోతే పార్టీ వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశాలు లేనట్లే కనిపిస్తున్నాయి.

# హైదరాబాద్ లో ఖమేనీ రోడ్

హైదరాబాద్, మార్చి 4, లక్ష్యం న్యూస్

ఇప్పుడు ఎక్కడ చూసినా, ఎక్కడ విన్నా యుద్ధం గురించే చర్చ. ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా యుద్ధ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతమవుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల నేపథ్యంలో ఒక పేరు మాత్రం పెను సంచలనం సృష్టిస్తోంది. అదే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ పేరు. ఇటీవలి దాడుల్లో ఖమేనీ మృతి చెందడంతో యుద్ధం మరింత తారాస్థాయికి చేరుకుంది. ఇక్కడ మరింత ఆశ్చర్యపోయే విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఖమేనీ పేరు మీద హైదరాబాద్ మహా నగరంలో ఏకంగా ఓ రోడ్డే ఉందట. ఏంటి.. వినడానికి చాలా వింతగా ఉంది కదూ..!ఇరాన్ దాడుల నేపథ్యంలో అల్లకల్లోలమైన ప్రపంచ దేశాలను ఇప్పుడీ విషయం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. భాగ్యనగరంలో 'ఖమేనీ' రోడ్డు ఉందన్న విషయం తాజా దాడుల నేపథ్యంలో కొత్తగా బయటికి వచ్చింది. అయతొల్లా అలీ ఖమేనీ మరణ వార్త ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తుండగా.. మరోవైపు, హైదరాబాద్ నగరంలో ఖమేనీ పేరుతో ఒక రోడ్డు ఉందన్న విషయం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. అది కూడా నగరంలోనే ప్రముఖంగా వినిపించే బంజారాహిల్స్‌లో ఈ పేరుతో రోడ్డు ఉండటం విశేషం. ఇక్కడే మరో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. అయతొల్లా అలీ ఖమేనీ పేరు మీద నగరంలో రోడ్డు ఉందన్న విషయం వైరల్ అవుతున్న నేపథ్యంలో ప్రస్తుతం మరణించిన నేత పేరుతో కాకుండా ఇరాన్ తొలి సుప్రీం లీడర్ జ్ఞాపకార్థమే ఈ రోడ్డుకు ఈ పేరు పెట్టారని అసలు విషయం బయటపడింది. ఈ విషయం మాకు ఇప్పటివరకూ తెలియదని, ఖమేనీ మరణం తర్వాతే ఇలాంటి ఆశ్చర్యం కలిగించే కొత్త విషయాలు బయటికి వస్తున్నాయని నెటిజన్లు అంటున్నారు.హైదరాబాద్ నగరంలో ఈ రోడ్డు ఎక్కడ ఉందనే కదా ఇప్పుడు మీ అనుమానం..! జీవీకే వన్ మాల్ ఎదురుగా ఉండే బంజారాహిల్స్ రోడ్డు నెం.7ని అధికారికంగా 'ఇమామ్ ఖమేనీ రోడ్' అని పిలుస్తారు. ఇదే ప్రాంతంలో ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం ఉండటంతో అప్పటి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ ఈ రోడ్డుకు ఈ పేరును పెట్టినట్లు సమాచారం. కుతుబ్ షాహీల కాలం నుంచి హైదరాబాద్, ఇరాన్ దేశాల మధ్య ఉన్న ధృడమైన సాంస్కృతిక, వాణిజ్య సంబంధాలకు గుర్తుగా అప్పటి అధికారులు ఈ నిర్ణయం తీసుకోవడమే కాకుండా అప్పటి ప్రభుత్వం ఈ పేరును అధికారికంగా రికార్డుల్లో కూడా చేర్చింది.ఇరాన్ మొదటి సుప్రీం లీడర్ రుహ్పొల్లా ఖమేనీ పూర్వీకులకు మన దేశంతో విడదీయలేని సంబంధాలు ఉండేవి. ఖమేనీ తాతలు ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాకు చెందిన కింతూరులో పుట్టారని చరిత్రకారులు చెబుతున్న మాట. 19వ శతాబ్దంలోనే ఖమేనీ పూర్వీకులు ఇరాన్‌కు వలస వెళ్లి అక్కడే రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడంతో ఈ సంబంధం ఇలా కొనసాగింది. అయితే.. తాజా దాడుల ఘటనలో అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతి చెందాడు. డౌన్‌టౌన్‌లోని ఖమేనీ కాంపౌండ్ లక్ష్యంగా ఫిబ్రవరి 28న ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, కోడలు, మనవరాలు ప్రాణాలు కోల్పోయారు. ఖమేనీ ఇరాన్ మరింత అట్టుడికిపోయింది. తమ దేశంపై దాడి చేసిన ఇజ్రాయెల్, అమెరికాలను వదిలే ప్రసక్తే లేదని ప్రకటన కూడా విడుదల చేసింది. ఈ క్రమంలో శత్రుదేశాల మధ్య పోరు మరింత తీవ్ర రూపం దాల్చింది. ఇదంతా ఇలా ఉండగా.. ఖమేనీ మరణం తర్వాత హైదరాబాద్ నగరంలో ఓ రోడ్డు ఉందనే విషయాన్ని ఓ నెటిజన్ తన ఫేస్‌బుక్ పేజీ ద్వారా వెల్లడించడంతో ఇక టి నుంచి సోషల్ మీడియాలో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది.

## ప్రాణం మీదకు వస్తున్న అల్లం వెల్లుల్లి పేస్ట్...

హైదరాబాద్, మార్చి 4,లక్ష్యం న్యూస్ :హైదరాబాద్?లో పెద్ద మొత్తంలో కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. ఇది ఆరోగ్యానికి ఎంతో ప్రమాదామని చెప్తున్నారు. కల్తీ వెల్లుల్లి-అల్లం పేస్ట్ ఎక్కువగా తింటే హానికరమైన ప్రభావాలు ఉంటాయని అంటున్నారు. అయితే దీని గురించి సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరుగుతుంది. దీనిని ఎక్కువగా తింటే.. అవయవాలు కుళ్లిపోతాయంటూ చెప్తున్నారు. మరి దీనిలో వాస్తవమెంతో చూసేద్దాం. హైదరాబాద్?లో తాజాగా నాలుగు వేల కిలోగ్రాముల కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకున్నారు. నివేదికల ప్రకారం హైదరాబాద్ పోలీసులు ఎంఎస్ మక్త రైల్వే గేట్ సమీపంలో ఆకస్మిక దాడి నిర్వహించి.. ఒక కంటైనర్‌లో అపరిశుభ్రంగా నిల్వ చేసిన అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను కనుగొన్నారు. ఈ కేసుకు సంబంధించి 21 ఏళ్ల వ్యక్తిని కూడా అరెస్టు చేశారు. ఈ కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ మీ ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో.. దాని వల్ల ఏ అవయవాలు ఎక్కువగా ప్రభావితమవుతాయో చూసేద్దాం.వంటగదిలో రోజూ ఉపయోగించే అల్లం-వెల్లుల్లి పేస్ట్ కల్తీ అయితే.. అది తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాన్ని కలిగిస్తుంది. చెన్నైలోని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో నమోదైన డైటీషియన్ దీపలక్ష్మి ప్రకారం.. ఈ పేస్ట్ పరిమాణాన్ని పెంచడానికి పిండి లేదా కార్న్‌ఫ్లోర్‌ను కలుపుతారు. దానిని తాజాగా కనిపించేలా చేయడానికి, ఎక్కువసేపు ఉంచడానికి కృత్రిమ రంగులు, సంరక్షణకారులు కూడా కలుపుతారు. కొన్ని సందర్భాల్లో పాత లేదా చెడిపోయిన అల్లం, వెల్లుల్లిని కూడా ఉపయోగిస్తారు.జూలై 2025లో ఇలాంటిదే ఒక కేసు నమోదైంది. అక్కడ ఆహార భద్రతా అధికారులు కొన్ని ఫుడ్స్?లో టైటానియం డయాక్సైడ్, మోనోసిట్రేట్ వంటి హానికరమైన కెమికల్స్ గుర్తించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం.. ఆహార ఉత్పత్తిలో ఇటువంటి పదార్థాల వాడకం నిషేధం. దర్యాప్తులో రంగును పెంచడానికి ఉపయోగించే పెద్ద మొత్తంలో టైటానియం డయాక్సైడ్, మోనోసిట్రేట్, పసుపు పొడిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను తీసుకోవడం వల్ల గ్యాస్, అసిడిటీ, విరేచనాలు వంటి జీర్ణ సమస్యలు వస్తాయి.

# ఉగాదికి ఏం జరగుతుంది...

విజయవాడ, మార్చి 4, లక్ష్యం న్యూస్

ఏపీలో కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్న తరుణంలో సమూల మార్పులు తీసుకురావాలని భావిస్తోంది. ముఖ్యంగా పాలనలో విప్లవాత్మక మార్పులు ప్రారంభించాలని చూస్తోంది. అందులో భాగంగా ఒక కొత్త మంత్రిత్వ శాఖను తెరపైకి తెస్తోంది. సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ అనే కొత్త శాఖ రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ శాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దగ్గరే ఉంది. అయితే దీని పేరిట ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి ఒక మంత్రికి బాధ్యతలు కట్టబెట్టె అవకాశం ఉంది. అయితే ఈ ఒక్క శాఖ కోసం మంత్రివర్గ విస్తరణ చేపడతారా? లేకుంటే భారీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. రేపు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భేటీ ఉంది. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయం దిశగా అడుగులు వేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. మార్చి 7 వరకు కొనసాగనున్నాయి. తరువాత మంత్రివర్గ విస్తరణ పై ఒక క్లారిటీ రానుంది. కానీ అసెంబ్లీ లాబీల తో పాటు ఎమ్మెల్యేలు ఒకచోటకు చేరే క్రమంలో దీనిపైనే చర్చ నడుస్తోంది. ప్రముఖంగా ఓ ఐదుగురు పేర్లు వినిపిస్తున్నాయి. అయితే సమూల ప్రక్షాళన ఉంటుందన్న ప్రచారం మాత్రం నడుస్తోంది. టిడిపి నుంచి చాలామంది మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారని తెలుస్తోంది. అయితే ఇప్పటికే మెగా బ్రదర్ నాగబాబు కు మంత్రి పదవి ఖాయమని ఏనాడో తేలిపోయింది. అయితే కొత్తగా ఏర్పాటు చేసే సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ శాఖను ఆయనకు అప్పగించే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమావేశం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. హోలీ రోజున ఈ ఇద్దరు లంచ్ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడానికి గల కారణాలపై అనేక రకాలుగా చర్చ జరుగుతుంది. కేవలం నామినేటెడ్ పోస్టులు, పాలనాపరమైన విషయాలపై చర్చించడానికి ఈ భేటీ జరిగిందని ఎవరూ అనుకోవడం లేదు. బలమైన కారణం ఉంటుందనే భావిస్తున్నారు. తిరుమల లడ్డూ వ్యవహారం ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని సొంత పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు. అనవసరంగా లడ్డూను పొడిగించి దానిని తెగే వరకూ టీడీపీ నాయకత్వమే లాగుతున్నారని సొంత పార్టీ నేతల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.దీనికి తోడు తాజాగా తిరుమలకు సంబంధించిన అనేక విషయాలు సోషల్ మీడియాలో నెట్టింట్ కనిపించడం, దానిపై ఎవరూ ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అది కూడా తమ ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుందని భావిస్తున్నారు. అందుకోసమే ప్రధానంగా ఈ సమావేశం జరుగుతుందని తెలిసింది. ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తారని, ప్రజల్లోకి మాత్రం కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతుందన్న అభిప్రాయం కూడా నేతల్లో కలుగుతుంది. అనవసరంగా రాద్ధాంతం చేయకుండా దీనికి ఫుల్ స్టాప్ ఎలా పెట్టాలి? ఎండ్ కు ఎలా తీసుకెళ్లాలన్న దానిపైనే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల మధ్య చర్చ జరిగే అవకాశముందని పార్టీ నేతలు చెబుతున్నారు.కూటమిలోని టీడీపీ, జనసేన ప్రజాప్రతినిధులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రధానంగా వివాహేతర సంబంధాల విషయాలు కూటమి ప్రభుత్వాన్ని ఇబ్బందికరంగా మారాయి. ఇటీవల రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు తాజాగా మరొక దేవస్థానం కమిటీ ఛైర్మన్ పై కూడా ఆరోపణలు చేయడం పార్టీ ప్రతిష్ట మంటగలుస్తుందని, ఇటువంటి విషయాలు ప్రజల్లోకి వేగంగా, తొందరగా చొచ్చుకు వెళతాయని అందుకే దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై పవన్, చంద్రబాబు నాయుడులు చర్చించినట్లు సమాచారం. అయితే యాక్షన్ తీసుకుంటే ఎలా ఉంటుంది? తీసుకోకుండా దీనిపై ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై కూడా చర్చ నడిచినట్లు విశ్వసనీయ సమాచారం. కూటమిలో బీజేపీ నేతల జోలికి వెళ్లే ధైర్యం లేక, జనసేన, టీడీపీ నేతలనే వైసీపీ లక్ష్యంగా చేసుకుందన్న అభిప్రాయం కూడా ఈ భేటీలో వ్యక్తమయినట్లు తెలిసింది

# తమిళనాడుపై రోజా ఫోకస్

తిరుపతి, మార్చి 4, లక్ష్యం న్యూస్

ఏపీ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు పొందిన రోజా ఇప్పుడు తమిళంపై ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తున్నారు. ముఖ్యంగా అక్కడి డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు వేడుకలకు హాజరై సందడి చేశారు రోజా. డీఎంకేకు మద్దతుగా తన గళం వినిపించారు. సమాజంలో మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న స్టాలిన్ సర్కార్ ను మరోసారి ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారుస్టాలిన్ అందిస్తున్న సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.యస్సార్ కాంగ్రెస్ పార్టీ తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా నిలవాలని చూస్తోంది. ఎందుకంటే తమిళనాడులో తెలుగు ప్రజలు అధికం. ఆపై రాయలసీమకు దగ్గరగా ఉంటుంది తమిళనాడు. ఈ క్రమంలో మరికొద్ది రోజుల్లో జరిగే ఎన్నికల్లో స్టాలిన్ పార్టీ గెలవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా కోరుకుంటుంది. కరుణానిధి ఉండే సమయంలో చంద్రబాబుతో ఆయనకు మంచి సంబంధాలు ఉండేవి. స్టాలిన్ విషయానికి వస్తే చంద్రబాబుతో మంచి సంబంధాలే కానీ.. కేంద్రంలో బిజెపితో టిడిపి ఉండడంతో స్టాలిన్ స్నేహానికి అడ్డంకిగా మారింది. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ వచ్చారు స్టాలిన్. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల్లో స్టాలిన్ పార్టీకి మద్దతుగా ప్రచారం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు సమాచారం.బలం పెంచుకోవాలనుకుంటున్న బిజెపి.. తమిళనాడులో బలం పెంచుకోవాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు షేర్ పెరిగింది ఆ పార్టీకి. సీట్ల పరంగా ఒక్కటి కూడా రాకపోయినా ఓట్ల పరంగా మాత్రం మెరుగుపడింది. అందుకే ఈసారి మిత్రులతో ముందుకు సాగాలని నిర్ణయించింది. ఎట్టి పరిస్థితుల్లో అధికార పార్టీకి ధీటుగా నిలబడాలని చూస్తోంది. ఏ అవకాశాన్ని జారవిడుచుకోవడం లేదు.. ఇటువంటి పరిస్థితుల్లో ఆచితూచి వ్యవహరిస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఏపీలో కూటమిపై విమర్శలు చేస్తుందే తప్ప.. కేంద్ర బిజెపిని పల్లెత్తు మాట అనడం లేదు. అయితే ఇప్పుడు తమిళనాడులో వైసిపి తీసుకున్న స్టాండ్ తో బిజెపి ఎలాంటి చర్యలకు దిగుతుందో చూడాలి. అయితే ఇప్పటివరకు కేంద్ర బిజెపి విషయంలో వైసీపీ సానుకూల నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. లోక్సభ స్పీకర్ ఎంపిక నుంచి పార్లమెంట్లో ప్రవేశపెట్టి పలు బిల్లుల వరకు మద్దతు తెలిపింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అటువంటిది తమిళనాడులో డీఎంకే కూటమికి మద్దతు అంటే సాహసంతో కూడుకున్న పని. అయితే అది రోజా స్వయంగా తీసుకున్న నిర్ణయమా? పార్టీ తీసుకున్న నిర్ణయమా? అన్నది తెలియాల్సి ఉంది. ఒకవేళ రోజా సొంతంగా నిర్ణయం తీసుకుంటే మాత్రం వైసీపీని ఇరకాటంలో పెట్టినట్టే..

# హైదరాబాద్ కు గంటన్నర లోపే...

విజయవాడ, మార్చి 4, లక్ష్యం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని ఫ్యూచర్ సిటీ నుంచి ఏపీ రాజధాని అమరావతి మధ్య ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా అత్యాధునిక సెమీ బుల్లెట్ ట్రైన్ రానుంది. ఇది అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి అమరావతికి గంటన్నరలో దూసుకెళ్లొచ్చు. హైదరాబాద్ నుంచి చెన్నైకు కేవలం 3 నుంచి 3.30 గంటల్లోనే చేరుకోవచ్చు.మార్గంలో సెమీ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పనులు ప్రారంభానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. హైస్పీడ్ కారిడార్ అలైన్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన సూచనలతో ప్రాజెక్టు స్వరూపమే పూర్తిగా మారిపోయింది. గతంలో పేర్కొన్న రూట్‌కు బదులు ప్రస్తుతం నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పక్కనుంచే రైల్వేలైన్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ప్రభుత్వం ప్రతిపాదనకు రైల్వేశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో హైదరాబాద్ నుంచి అమరావతి మీదుగా చెన్నైకు వెళ్లే హైస్పీడ్ రైలుకు మిర్యాలగూడ మీదుగా సాగే కొత్త మార్గంలో ప్రాథమిక సర్వే పూర్తిచేసి, అలైన్‌మెంట్ డ్రాఫ్ట్‌ను రైల్వే బోర్డు సిద్ధం చేసింది.హైదరాబాద్ టూ చెన్నై హైస్పీడ్ రైల్వే ప్రాజెక్టు పూర్తయితే.. ఏపీ, తెలంగాణ రాజధానుల మధ్య దూరం సగానికిసగం తగ్గుతుంది. ప్రస్తుతం రైలులో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లాలంటే ఐదు గంటల సమయం పడుతుంది. అదే సెమీ బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తే గంటన్నర సమయంలోనే హైదరాబాద్ నుంచి ఏపీ రాజధానికి చేరుకోవచ్చు.ఇదిలాఉంటే.. ఒకే కారిడార్‌లో రోడ్డు, రైలు మార్గాలు ఉండటం వల్ల లాజిస్టిక్స్ ఖర్చు భారీగా తగ్గుతుంది. సెమీ బుల్లెట్ ట్రైన్ గంటకు 250 కిలోమీటర్ల పైచిలుకు వేగంతో దూసుకుపోయేలా టెక్నాలజీని వినియోగిస్తారు. దీంతో ఈ కారిడార్‌ను నేరుగా చెన్నై వరకు పొడిగించడం ద్వారా హైదరాబాద్ టూ చెన్నైకు మూడు నుంచి మూడున్నర గంటల్లోనే చేరుకోవచ్చు.ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని రాబోయే ఐదేళ్లలోపు పూర్తి చేయాలని పక్కా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. డీపీఆర్ పూర్తయిన వెంటనే ఏఏ గ్రామాల మీదుగా అలైన్‌మెంట్ వెళ్తుందనే కచ్చితమైన వివరాలతో త్వరలో నోటిఫికేషన్లు వెలవడే అవకాశం ఉంది.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO